అమృతాంజనీవారి
శ్రీమరమందు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 206 FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO గురువారం 31-10-1957 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర మద్రాసు ఎల్లల ఒప్పందం శాశ్వతం

త్వరలో అల్పసంఖ్యాకుల రక్షణ సమస్యలపై తగు ఏర్పాట్లు

లాభనష్టాల బేరీజుకూడదని మద్రాసుమంత్రిహితవు

మద్రాసు, అక్టోబరు 30: "ఆంధ్ర మద్రాసు సరిహద్దు తగాదా శాశ్వతంగా పరిష్కారమైపోయింది. ఏ పరిస్థితిలోనూ దానిని యిక తిరగదోడడం అంటూ జరగదు" అని ఆర్థికమంత్రి, సభా నాయకుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం యీవాళ మద్రాసు శాసనసభలో ప్రకటించారు

శ్రీ సత్యవాణి కలయార్ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ఆంధ్ర మద్రాసు ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం పరిహద్దుల పరిరక్షణకు సంబంధించిన శాసనం త్వరలో తయారు అవుతుందని కూడా చెప్పారు

తరువాత శ్రీ సుబ్రహ్మణ్యం ఇంకా తేలా అన్నారు

"మద్రాసురాష్ట్రంలో ఉండిపోయే అరణియార్ ప్రాంతపుప్రజలు ధూములకు ఇబ్బంది లేకుండా నీటి పరిపాలనా ఏర్పాట్లను ఆలోచించి తగు నిర్ణయం చేయటానికి ఒక ప్రత్యేక ఉద్యోగుల సంఘాన్ని నియమించాం తత్ఫలితంగా అరణియార్ ఎల్లాంటి వివాదాలు రాకుండా ప్రయత్నిస్తారు ఈ సంఘం నివేదికను అనుసరించి ఆంధ్ర మద్రాసు ప్రభుత్వాలు ఒక శాశ్వతమైన ఏర్పాటుకు వస్తాయి

దక్షిణ ప్రాంతీయ మండలి తాలూకు మంత్రుల సంఘం మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రాలలోని భాషా అల్పసంఖ్యాకుల హక్కులకు పూర్తి రక్షణలకు సంబంధించిన ఒక పథకాన్ని తయారు చేస్తుంది"

"పరిహద్దుల పర్యటనవల్ల 80 వేల మంది తమిళులు ఆంధ్రకు, 90 వేల మంది తెలుగువారు మద్రాసు రాష్ట్రానికి మారారు చాలా కాలంగా పరిష్కారం కాకుండా ఉన్న సమస్య పరిష్కారమైంది. అందుకు మనమంతా సంతోషించాలి మన లాభనష్టాలను చూచుకోకూడదు" పొరుగు మైసూరు ప్రాంతాలు ఆంధ్రకు మారి, చుట్టు భూములు మద్రాసుకు వచ్చినమాట నిజమేనా అని ఒకరు అడగా "మనమ్యుగే మనకు ఆస్తి అధికంగా చూస్తే మనకే చాలా లాభం ముట్టింది" అని మంత్రి చెప్పారు.

శ్రీ యస్. కే పళనిస్వామి ప్రశ్నకు ప్రత్యుత్తరంగా ఆంధ్రమంచి మద్రాసుకు మారిన ప్రాంతాలను ఒకతాలూకాగా నిర్మించదలచినపని అది ప్రత్యేక జిల్లామాత్రం కాకుండా అల్పసంఖ్యాకులను ఏజిల్లాతో చేర్చాలో ముందు ముందు నిర్ణయిస్తారనీ మంత్రి అన్నారు

ఆంధ్ర మద్రాసు తగాదా పరిష్కార విషయంలో కొన్ని వర్గాలకు అసంతృప్తి కలిగినందువల్ల, ఆందోళన జరిగితే యీ సమస్యను తిరుగతోడే అవకాశం ఉన్నదని అనీ, అటువంటి ప్రయత్నం జరిగేలోగా ఉభయప్రభుత్వాల ఒప్పందాన్ని మద్రాసు ప్రభుత్వం అమలు పరచాలనీ శ్రీ కే వినాయకం కోరారు

మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఇక మీద ఎలాటి పరిహద్దు పర్యటనాలూ ఉండబోవు ఉభయప్రభుత్వాలూ పరిహద్దు సమస్య విషయంలో శాశ్వతమైన ఒక ఒప్పందానికి వచ్చి, ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ప్రాంతీయమండలి సభలో ప్రకటించాయి ఆ పంచతి ప్రాంతీయ మండలి సమావేశ వివరాల పుస్తకంలోకూడా రాయడం జరిగింది అందువేత ఆ ఒప్పందాన్ని తిరుగతోడడమనేది ఉండదు"

తెంగల్పట్టుజిల్లాలోవివాదప్రాంతాలు కావివికూడా, మంత్రి శ్రీ భక్తవత్సలం ప్రకటనలకూ, హామీలకూ విరుద్ధంగా, ఆంధ్రకు మారినవనీ, అలాటి మార్పుకు కారణం ఏమిటనీ శ్రీ కే అన్నజగన్ ప్రశ్నించారు.

మంత్రి భక్తవత్సలం "నేను ఎవరికీ ఏ అభయమూ యివ్వలేదు. యేలాంటి సవాలూ చేయలేదు"

మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం "యే ఒప్పందమైనా యిచ్చిపుచ్చుకోనే వద్దతిపై జరగాలి నేను అన్ని తమిళ ప్రాంతాలనూ కావాలనిగాని తెలుగు ప్రాంతాలను యివ్వటానికి సమ్మతించని పక్షంలో ఒప్పందంయేదీ కుదరదు ఈ సమస్య యిప్పుడు శాశ్వతంగా పరిష్కారమైపోయింది అందుకు సుబ్రమణ్యం సంతోషించాం. ఎంత మనకు లాభించింది ఎంతనష్టపడ్డామనేది యిందులో ప్రధానంకాదు"

అరణియార్ ప్రాజెక్టు నీటిపై ఆధారపడే చాలా ఆయకట్టు ధూములు యింకా మద్రాసురాష్ట్రంలో ఉన్నందున ఆ ధూములకు నీటిసరఫరా సక్రమంగా సాగటానికి ఏర్పాటుచేయడం జరిగిందా అని ఒక సభ్యుడు అడగా ఆ విషయమై ఆలోచించి నిపాత్రుచేయటానికి ఒక అధికార సంఘాన్ని నేకరనీ ఆ సంఘసిఫార్సులను అనుసరించి ఘర్షణలేకుండా సమస్య పరిష్కారం కావుందనీ సభాధ్యక్షుడు అన్నారు

శ్రీ యస్. కే పళనిస్వామి నీటి సరఫరా విషయంలో ఘర్షణలు తగాదాలు ఎందుకు ఉత్పన్నం కావాలి? మనమందరమూ భారతదేశం పౌరులమే కదా ఇలాటి విషయంలో ఒక ప్రత్యేక సంఘాన్ని ప్రభుత్వం ఎందుకు నియమించాలి? ఆంతరంగిక శాఖ మంత్రి ధూములకు నీరుసరఫరా జరగకపోతే మైనా యిందుకు కారణమా?

మంత్రి -గౌరవధ్యక్షులే యింతకు హీనభావాన్ని ప్రకటించడంకు కాకు విచారం కలుగుతున్నది ఈ ప్రశ్నకు నేను తీవ్రంగా నిరసన చెప్పుతుంటున్నాను.

సభాపతి నేనుకూడా ఆ ప్రశ్నను నిరాకరిస్తున్నాను.

శ్రీ యస్ వి ఆదిత్యన్ - ఆంధ్ర మిగిలిపోయిన తమిళులు ఎవరైనా మద్రాసు రాష్ట్రానికి వచ్చి నివాసం ఏర్పరుచుకోదలిస్తే వారికి ప్రభుత్వం సౌకర్యాలిస్తుందా?

మంత్రి -వారు ఆ ప్రాంతాలలో పరాయివారు కాకు పరిపాలనా సౌకర్యం ముఖ్యంగా కృషిలో ఉంచుకునే రాష్ట్రాల పునర్విభజనం జరిగింది- అయినా భాషా అల్ప సంఖ్యాకుల విద్య తదితర హక్కులకు రక్షణకై ఒక పథకం తయారుచేయడానికి ప్రాంతీయ మండలి మంత్రుల సంఘాన్ని నియమించింది

రుకోవ్‌కు కొత్త ఉద్యోగం

ఇంకా తేలలేదని కృష్చేవ్ ప్రకటన

మాస్కో, అక్టోబరు 29: మార్షల్ జార్జి ఝుకోవ్ భవితవ్యంపై ఇంకా నిర్ణయం జరుగలేదు కానీ, ఆయన అనుభవానికి అర్హతకు తగిన కొత్త ఉద్యోగం ఆయనకు లభిస్తుంది" అని సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నికితా కృష్చేవ్ ప్రకటించారు

టర్కీజాతీయ దినోత్సవ సందర్భంలో ఇక్కడి టర్కిష్ రాయబార కార్యాలయంలో జరిగిన విందులో విదేశాల ప్రతినిధి విశేషులలో మాట్లాడుతూ శ్రీ కృష్చేవ్ పైవిధంగా చెప్పారు

శ్రీ కృష్చేవ్ ఇలా చెప్పారు కక్షపోక ఝుకోవ్‌ను చూశాను ఆయనతో మాట్లాడాను. ఆయన ఆరోగ్యం బాగానే ఉన్నది ఝుకోవ్‌కు కొత్త ఉద్యోగం ఏమిటో మేము ఇంకా నిర్ణయించలేదు. అయితే ఆయనకు కొత్తఉద్యోగం తప్పక లభిస్తుంది ఆ ఉద్యోగం సంగతి త్వరలో మీకు ఏమీ తెలియకపోవచ్చు అది ఆయన అనుభవానికి, అర్హతలకు తగిఉంటుంది మనిషి జీవించిఉన్నప్పుడు కొన్ని జీవాణువులు నశిస్తూ ఉంటాయి వాటి స్థానంలో మరికొన్ని పుటుతూ ఉంటాయి జీవితం సాగిపోతూనే ఉంటుంది"

టర్కీ రాయబార కార్యాలయంలో విందు ప్రారంభమైన తరువాత 45 నిమిషాలకు శ్రీ కృష్చేవ్, బోర్గనిన్ ప్రధాని మార్షల్ బుల్గానిన్, ఉప ప్రధాని శ్రీ అనాస్టాస్ మికోయాన్ వచ్చారు వారి రాక విదేశాల రాయబారులు అందరికీ ఆశ్చర్యం కలిగించినది. కక్ష ప్రపంచయుద్ధంలో రష్యాలో విశిష్టమైన సైన్యాధిపతులలో ఒకరు అయిన మార్షల్ ఇవాన్‌బాగ్రమ్యాన్ కూడా వారితోపాటు వచ్చారు ఇప్పటికీ కొన్నిసమస్యలు ఆయన సమాచారం ఏమీ తెలియలేదు

ఇటీవల టర్కీపై రష్యా విమర్శ అధికం కావడంచేతను, మార్షల్ ఝుకోవ్ భవితవ్యంపై బోర్గనిన్ అగ్రనాయకులు ఇంకా మంతనాలు సాగిస్తూఉన్న కారణంచేత బోర్గనిన్ రాయబారులు టర్కిష్ రాయబార కార్యాలయానికి రావడం విదేశాల రాయబారులకు విస్మయం కలిగించినది.

కల్పితకేశాల రాయబారులతో మాట్లాడుతూ శ్రీ కృష్చేవ్ ఇలా అన్నారు: "యుద్ధంతోలేవాడు పశువు కాగా యుద్ధంకావాలనేవానిని ఒక్కడికి తోడానివ్వండి. యుద్ధం సంగతి మాట్లాడడం ఎందుకు? యుద్ధంలేదు."

మార్షల్ ఝుకోవ్ భవితవ్యంపై శ్రీ కృష్చేవ్ చేసిన ప్రకటన లోగడ శ్రీ క్యాసెల్లాస్ మాంటోవ్‌ను మంగోలియాలో రాయబారిగా నియమించిన సందర్భంలో చేసిన ప్రకటనవలె ఉన్నదని అనధికారవర్గాలవారు చెప్పారు

ఝుకోవ్ సంగతి అడగగా "అది అంతరంగిక వ్యవహారం" మని మార్షల్ బుల్గానిన్ అన్నారు. ఆయన జాతీయోద్యమంలో ఉన్నత సైనికపరిషత్తు అధిపతిగా ఉన్నారు

ఝుకోవ్ విషయంలో జరిపిన తర్కవితర్కాల కారణాలు వివరిస్తూ ప్రకటన చేస్తారా అని ప్రశ్నించగా మార్షల్ బుల్గానిన్ ఇలా చెప్పారు "అవును, ప్రజలకు వాస్తవం తెలియకుండా మరుగుపుచ్చడం మాకు అలవాటు లేదు. పిరిమి పహించండి త్వరలోనే మీకు కొంత తెలుస్తుంది"

ఝుకోవ్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించగా మార్షల్ బుల్గానిన్ ఇలా చెప్పారు "ఆయన మాస్కోలో ఉన్నారు. ఆయనకు విదేశాలకు వెళ్లే కోరిక ఏమీ లేదు ఏదైనా ఒక కుటుంబంలో అన్నదమ్ములలో పెద్దవాళ్లు, చిన్నవాళ్లు ఉన్నప్పుడు పెద్దవాళ్ళు ఏమైనా నిర్ణయానికి వస్తే చిన్నవాళ్ళు కొట్లాడకు కాని చిన్న తమ్ములకు తెలియకుండా పెద్దవాళ్ళు నిర్ణయాలు ఏమీ చేయరాదని నేను చెబుతున్నాను"

అంతర్జాతీయ రంగంలో అమెరికా, రష్యా అగ్రపోరదులవలె ఉన్నదని ఆయన చెప్పినట్లుగా రాజకీయవర్గాల వారు భావించారు

అయితే ఝుకోవ్ అమెరికాకు వెళ్ళాలని పత్రికా విలేఖరులు ప్రశ్నించగా మార్షల్ బుల్గానిన్ ఇలా చెప్పారు "ఆయన అమెరికాకు వెళ్లడం డెలెసకు ఇష్టంలేకపోయింది ఇప్పుడు పరిస్థితి మారింది ఈమధ్యలో అసాధారణమైన విషయం ఏమీ లేదు ఉపాహారంకు విల్సన్ భవనంలో కూడా మరొకరిని నియమించడం జరిగినది (శ్రీ ఛార్లెస్ విల్సన్ లోగడ అమెరికా రక్షణశాఖ మంత్రిగా ఉన్నారు)"

శ్రీయుతులు కృష్చేవ్, మికోయాన్, బుల్గానిన్ విందకు హాజరైన పశ్చిమరాజ్యాల రాయబారులు అందరిని పలుకరించారు ఇటీవలి కాలంలో ఇలాంటి సంఘటన ఎప్పుడూ జరుగలేదు

టర్కీ రాయబార కార్యాలయానికి రావడంబట్టి పశ్చిమదేశాలతో సామ్యం తగిలట్లు భావించవచ్చునా అనీ, అది శాంతి సూచిస్తుందా అనీ పత్రికా విలేఖరులు ప్రశ్నించారు. "అవును అది శాంతి సూచకమే"నని శ్రీ కృష్చేవ్ సమాధానం ఇచ్చారు

అగ్రనాయకులలో విభేదాలు

రక్షణశాఖమంత్రి పదవినుంచి మార్షల్ ఝుకోవ్‌ను తొలగించడానికి కారణమైన ప్రధాన సమస్యలపై పోలిటెట్ కమ్యూనిస్టు అగ్రనాయకులలో విభేదాలు ఏర్పడినట్లు తెలుస్తున్నది

పార్టీ కేంద్రసంఘం ఈ రోజు తెల్లవారుజామువరకు సమావేశం జరిపింది అయినా ఝుకోవ్ భవితవ్యంపై ఒక నిర్ణయానికి రాలేదు సమావేశం కొనసాగుతుంది.

ప్రపంచశేశాల సమాజీకరణం దృష్ట్యా రష్యా సైనికరంగంలో అనుసరించవలసిన విధానం గురించే ప్రస్తుతం దర్పలు జరుగుతున్నవని పరిశీలకులు చెప్పారు రష్యా యుద్ధోన్ముఖం కాకుండా మార్షల్ ఝుకోవ్ ఇంతవరకు పాటిస్తున్నారని కొందరు చెప్తున్నారు

బ్రిటిష్ కమ్యూనిస్టు పత్రిక వ్యాఖ్య

లండన్, అక్టోబరు 29 పోలిటెట్ పాయుధబలాలలోని కమ్యూనిస్టుపార్టీ కూటముల కార్యకలాపాలకు అవరోధం కల్పించడమే" మార్షల్ ఝుకోవ్ తొల

(8 వ పుట చూడుడు)

మాండలే రైలుపై కమ్యూనిస్టు దాడి

10 మంది మృతి

రంగూన్, అక్టోబరు 29: నిన్న మాండలే దగ్గిర కమ్యూనిస్టు విద్రోహులు ఒక బండిపై దాడిచేసి బాంబులు పేల్చారు ఈదాడివల్ల పదిమంది చనిపోయారు చాలామందికి గాయాలు తగిలాయి

రైలు మాండలేకు ఉత్తరంగాఉన్న మాండయా స్టేషన్ నించి బయలు దేరింది మాండలే స్టేషనులో రైలు మార్గంలో బాంబులు పేలాయి మూడు పెటలు పటాలుతిప్పి భిన్నాభిన్నమయి పోయాయి

ఆ పక్కనే పాంచి ఉన్న మరొక కమ్యూనిస్టులు వెంటనే తుపాకులు కాల్చారు రైలులో ఉన్న పోలీసులు కూడా తుపాకులు కాల్చారు కానివారి సంఖ్యకన్న విద్రోహులసంఖ్య చాలా పెద్ది అధమం ముగ్గురు విద్రోహులు యినా చనిపోయి ఉంటారనీ మరికొందరు గాయాలుతగిలి ఉండవచ్చునని అనుకుంటున్నారు ఆపైన విద్రోహులు పారిపోయారు ప్రవేశించి దోపిడీ పాల్పడ్డారు రైలులో ఉన్న ఒక పోలీస్ ఉద్యోగిని చంపివేశారు

టిటోకు అస్వాస్థ్యం

బెల్‌గ్రేడ్, అక్టోబరు 29 అధ్యక్షుడు మార్షల్ టిటోకు ఇప్పట్లో ఎక్కడికీ ప్రయాణాలు చేయరాదని వైద్యులు సలహా ఇచ్చారు.

పోలిటెట్ విప్లవకారిశోత్సవాలలో పాల్గొనేటి యుగోస్లావ్ ప్రతినిధివర్గానికి మార్షల్ టిటో బాయకర్తవ్యంవహిస్తారని ఇక్కడివారు ఇంతవరకూ అనుకుంటున్నారు

మార్షల్ టిటో కొలదికాలంలో కీళ్ళ వాదంతో బాధపడుతున్నారు క్రింటటి ఏడాది డిసెంబరులో కొన్ని వారాలపాటు ఆయన కీళ్ళవాతానికి చికిత్స తీసుకొన్నారు

తిరిగి ఆకస్మికంగా కీళ్ళవాతం ప్రకోపించిందని చెప్తున్నారు

ఇజ్రేల్ పార్లమెంటులో బాంబు పేలుడు

మంత్రులకు బాగా గాయాలు

టెల్‌అవీవ్, అక్టోబరు 29 ఈరోజు ప్రేక్షకుల స్థానంనించి ఒక యువకుడు విసిరిన చేతి బాంబు ఇజ్రేల్ పార్లమెంటులో పేలింది దీనివల్ల ప్రధాన మంత్రి శ్రీ డేవిడ్ బెన్ గురియన్‌కు, విదేశాంగ శాఖమంత్రి శ్రీమతి గోల్డా మీరుకు, మరి ముగ్గురు మంత్రులకు గాయాలు తగిలాయి బాంబుముక్కలు పైకెగిరాయి పలువైపులా పాకక్రమ్మింది మంత్రులుకూర్చునే స్థానాలు రక్తంతో తడిశాయి

గాయాలు తగిలిన మంత్రుల బాధతో మూలుగుతూంటే ప్రేక్షకుల స్థానాలనుండి హాహాకారాలు చెలరేగాయి

ప్రేక్షకులు, నౌకరులు కలిసి ప్రేక్షకుల స్థానానికి పక్కనున్న 20 ఏళ్ళ భయస్కుగల డ్యూడ్ అనే యువకుణ్ణి పట్టుకున్నారు ప్రేక్షకులే యువకుణ్ణి దండివెయ్యకుండా పోలీసులప్పుడుపడ్డారు.

ప్రధానమంత్రికి ఎగిరిపడిన బాంబు ముక్కవల్ల స్వల్పంగా గాయాలు తగిలాయనీ శ్రీమతి గోల్డా మీర్ కాళ్ళకు గాయాలు తగిలాయనీ తెలుస్తున్నది

బాగా గాయాలు తగిలినమంత్రి శ్రీ మోషే సాపిరో ఈయన మతి వ్యవహారాల శాఖమంత్రి శ్రీ సాపిరో తలమీంచి గుండెనించి రక్తం ప్రవహించింది

పార్లమెంటులో విదేశీ వ్యవహారాలపై చర్చ జరుగుతూండగా ఈబాంబు దురంతం జరిగింది

పోలీసులకు దొరికిన యువకుడు పక్కతీర్పులోడానికై ఈ విద్రోహదాడి జరిపానని అంగీకరించాడని పోలీసులు అన్నారు.

ఇతడిపేరు మోషీయాకల్ డ్వెక్ ఇతనికి మతిస్థిరం తప్పినదనీ, ఒక పంచత్వరం పూర్వం ఇతడు టెల్ అవీవ్‌లో ఒక ఆస్పత్రికి నిప్పంటించాలని ప్రయత్నించాడనీ పోలీసులు అన్నారు.

గాయాలు తగిలిన మతి వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ సాపిరో పరిస్థితి చాల ప్రమాదకరంగా ఉన్నదని ఈరోజు రాత్రి ఒక అధికార ప్రకటన వెలువడింది ప్రధానమంత్రికీ, విదేశాంగ శాఖ మంత్రికీ చాలా స్వల్పంగానే గాయాలు తగిలాయనీ, వీరిద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారనీ ఈప్రకటన తెలియజేస్తున్నది

రవాణా శాఖమంత్రి శ్రీ మోషే కార్మాల్ కుడిచెయ్యి విరిగింది అంతేకాని ఈయన పరిస్థితి ప్రమాదకరంగా లేదు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ బూర్గిలైకి చాలా స్వల్పంగానే గాయాలు తగిలాయి.

పరిపాలనకు తెలుగు పదాలు

25 గురితో సంఘం

హైదరాబాదు, అక్టో 30 శాసననిర్మాణంలోనూ, న్యాయశాస్త్ర విషయాల్లోనూ, పరిపాలనా వ్యవహారాల్లోనూ, ఇంగ్లీషు పదములకు సరియైన తెలుగు పదజాలాన్ని తయారు చేసే నిమిత్తం, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు తాము అధ్యక్షులుగా, 24 మంది సభ్యులతో ఒక సంఘాన్ని నియమించారు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ అధికారికంగా ఈ పదజాలాన్ని ప్రకటిస్తుందనుకో అనుసరిని ఈ సంఘంలో నియమించే అధికారం అధ్యక్షునికి ఉంది.

ఇంగ్లీషు పదములకు సరియైన హిందీ పదములను నిర్ణయించేందుకు లోక్ సభ సభాపతి ఇటువంటి సంఘాన్ని నియమించారని, ఈ సంఘం 21 వేల హిందీ పదాలను తయారుచేసిందని శ్రీ కాళేశ్వరరావు తెలియజేశారు.

తెలుగు పదజాలాన్ని నిర్ణయించడానికి సంఘాన్ని నియమించాలనే ప్రతిపాదనను ఈ సభలో అన్ని వర్గాలవారు అంగీకరించారని, ఈ సంఘం నిర్ణయించే తెలుగుపదముల ఫలితంగా, శాసన సభ వ్యవహారం సులభం కాగలదని ఆశిస్తున్నానని శ్రీ కాళేశ్వరరావు చెప్పారు

ఈ సంఘానికి శాసనసభ కార్యదర్శి జి వి చౌదరి కార్యదర్శిగా ఉంటారు సంఘంలో మిగతాసభ్యులు డా వి. గోపాలరెడ్డి (ఆర్థికమంత్రి) కె విశ్వనాథం(సిటీకవర్లమంత్రి) డి పట్టయ్య(కార్మికమంత్రి) పాటూరి సత్యనారాయణ, ఎన్ పరోత్తమరెడ్డి, కార్ల వెంకటేశ్వరరావు, మాడపాటి హనుమంతరావు, లక్ష్మీరంజనం, మల్లింపల్లి సోమశేఖరశర్మ, దేవులపల్లి రామానుజరావు, గిడుగు సీతాపతి, భీమిడిపాటి కాళేశ్వరరావు, పి. విశ్వనాథరావు, ఆర్ వి రామకృష్ణరాజు, రావి నారాయణరెడ్డి, ఎం ఆర్ అప్పారావు, పి రామస్వామినాయుడు, సుబ్బబోజంగ్ బహదూర్, బోయిభీమన్న, ఎం వెంకటరంగయ్య దేవులపల్లి కృష్ణశాస్త్రి, కొడాలి నారాయణరావు, డి. విశ్వనాథరావు

భద్రాచలం-రుద్రంపూరు మధ్య బ్రాడ్‌గేజి మార్గానికి ప్రారంభం

కొత్తగూడెం గనులలో ఇక అధికోత్పత్తి

[స్వకీయ విలేఖరి]

కొత్తగూడెం, అక్టోబరు 30 భద్రాచలం రోడ్డు-రుద్రంపూరు స్టేషన్లమధ్య (కొత్తగా అభివృద్ధి చెందుతున్న గనులప్రాంతం) కు 26 లక్షల ఖర్చుతో 9 మైళ్లు పొడవుగా నిర్మించిన బ్రాడ్‌గేజ్ రైలుమార్గానికి కేంద్ర రైల్వే మినిస్టర్ సూపరింటెండెంటు జనాబ్ రఫీ హైదరీ నేడు ప్రారంభం చేశారు

ఈ రైలుమార్గం నిర్మాణం ద్వారా గనులలో అధికోత్పత్తికి దోహదమిచ్చినట్లయినవి గనుల ప్రతినిధి ఒకరు అన్నారు చాలా దూరంలో వుంటున్న గనుల నుంచి ప్రస్తుతం చిన్న లారీలలోను, లారీలలోను మార్గమే భద్రాచలం రోడ్డు స్టేషన్ సమీపంలో "ట్రాన్స్‌బిండింగ్" యంత్రం వున్నతోటకు బొగ్గు వస్తూవున్నది ఇక యీ ఇబ్బంది తీరుతుంది రైలుమార్గం అటు చివరన (కొత్త "ట్రాన్స్‌బిండింగ్" యంత్రం ఏర్పాటు కూడా పూర్తి కావస్తున్నది జనవరి నుంచి ఇందులో పని ప్రారంభిస్తారు.

ఇందుమూలంగా ద్వితీయ ప్రణాళికా కాలంలో 30 లక్షల టన్నుల బొగ్గు అధికంగా ఉత్పత్తి అవుతుంది ఎడ్లవాగుపై రు 8 లక్షల ఖర్చుతో 200 అడుగుల పొడవుగల వంతెన గనులనిర్వాహకులు నిర్మించి వున్నారు. గట్టి పునాదులపై ఏడాదిలోనే ఈ వంతెన నిర్మింపతగలగడం ఒక విశేషం.

ఈ కొత్త బ్రాడ్‌గేజ్ మార్గంపై "ఫ్లాగ్" స్టేషన్లు తెరవడం సమంజసం కాదని, ఇది గనులలో ఉత్పత్తి పెరుగుదలకు గనుల నిర్వాహకులు ప్రత్యేకంగా వేయించుకున్న మార్గమనీ జనాబ్ హైదరీ చెప్పారు ఒకవేళ అటువంటి స్టేషన్లు తెరవడం న్యాయమే గనుక అయితే ప్రజల అవసరాలు తీర్చవలసి వుంటే కొన్ని ఇతర చిట్టచివరలు పుట్టవచ్చునని కొందరు అన్నారు.

దొర్నకల్-భద్రాచలం రోడ్డు మార్గంలో దొర్నకల్లు-కాకిపల్లి మధ్య "బొగారం"ఫ్లాగ్ స్టేషన్ ఒకటిత్వరలో తెరుస్తారని తెలియజేశారు

ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఉపాధ్యక్షుడుగా డి ఎస్ రెడ్డి

హైదరాబాదు, అక్టోబరు 30: ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులుగా డి ఎస్ రెడ్డిని నియమించారు. మూడేళ్ల పాటు వీరు ఈ పదవిలో ఉంటారు

ఇప్పుడు ఈ పదవిని శాశ్వతంగా నిర్వహిస్తున్న శ్రీ ఎం ఎస్ దొరైస్వామి పదవీకాలం మధ్యలో విరమిస్తారు.

రు 100 లోపు జీతంవారికి సహాయం

సచివాలయ సిబ్బందికి: గోపాలరెడ్డి వెల్లడి

హైదరాబాదు, అక్టోబరు 30 నూరు రూపాయల లోపు జీతం తీసుకొనే సచివాలయ ఉద్యోగులకు, యేదో కొంత ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డి ఇవాళ శాసనసభలో చెప్పారు.

ఈ సహాయం, కేంద్రం సూచించిన భత్యాలను ఇవ్వడం అయివుండవచ్చు

కాన్‌గ్రెస్‌పెడ్ ఉద్యోగుల జీతాలకు సంబంధించిన అభ్యర్థనలకు సమాధానమిస్తూ, ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాల భూమిశిస్తు, పాటాదుబండపన్ను మొదలైనవాటిల్లో రేషాపున్నట్లే ఈ రెండు ప్రాంతాల ఉద్యోగుల జీతాల్లోకూడా రేషాపుందని, పిటిన్నింటినీ క్రమేణీ పద్ధతిగా చేసుకోవచ్చునని చెప్పారు

ఇదివరకటి హైదరాబాదు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఏర్పడబోయేముందు సచివాలయ ఉద్యోగుల భత్యాన్ని జీతంలో కలిపివేసిందని శ్రీ గోపాలరెడ్డి తెలియజేశారు.

భత్యాన్ని జీతంలో కలపకూడదని కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు ఇది విరుద్ధంకాదా అని ఒక రడ్డగ్గా, "ఇదివరకటి హైదరాబాదు ప్రభుత్వం చేసిన ఉత్తర్వులపై ఇప్పటి ప్రభుత్వం తన అభిప్రాయం చెప్పడం మంచిపని కాదని ఆర్థికమంత్రి సమాధానమిచ్చారు

"రెండుప్రాంతాల ఉద్యోగుల జీతాలూ, భత్యాలలోనూ వ్యత్యాసం వల్ల, ఉద్యోగులలో అసంతృప్తి ఏర్పడినందుకని ప్రభుత్వానికి తెలుగు ఎన్ జి ఓ సంఘం తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తులుకూడా అందాయి అయితే ఎంతో డబ్బు కావాల్సి వుంటుంది గాబటి రెండు ప్రాంతాల ఉద్యోగులజీతభత్యాలను సమంచేయడం సాధ్యమైనపనికాదు" అని గోపాలరెడ్డి స్పష్టంచేశారు.

భారత రాయబారిపై వ్యక్తిగత దూషణ

కరాచీ, అక్టోబరు 29 పాకిస్తాన్‌లోని కొన్ని పత్రికలు భారత హైకమీషనరు శ్రీ పి సి దేశాయ్‌ని తీవ్రమైన వ్యక్తిగతంగా దూషించినందుకు భారతదేశం పాకిస్తాన్ ప్రభుత్వానికి నిరసన తెలియజేసింది ఈ అధికారపత్రికాన్ని పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయానికి భారతరాయబార కార్యాలయం అందజేసింది శ్రీ దేశాయ్ చేసినపనులంటూ తన పత్రికలు కొన్ని కట్టుకథలనుఅల్లాయి తూర్పుపాకిస్తాన్‌లోని అతి ముఖ్యులనుండి పాకిస్తాన్ అంతరంగిక రాజకీయాలలోని రహస్యాలను తెలిసికొంటున్నారని తీవ్రమైన ఒక వార్తాపంక్తి శ్రీ దేశాయ్‌పై ఆరోపణ చేసింది ఈ వార్తను ప్రముఖంగా కొన్ని ఉర్దూ, ఇంగ్లీషు పత్రికలు ప్రచురించాయి ప్రత్యేక నియోజకవర్గాలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొట్టేందుకే శ్రీ దేశాయ్ తూర్పు ఢాక్కాకు వెళ్ళారని కూడా కల్పించారు శ్రీ దేశాయ్‌ని తిరుచేరమండి తొలగించవలసిందని భారతదేశాన్ని కోరాలని ఒక ఇంగ్లీషుపత్రిక పాకిస్తాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సంపాదకీయం వ్రాసింది. దక్షిణాఫ్రికా, సింహళదేశాలలో రాయబారిగా ఉండినా శ్రీ దేశాయ్ వ్యవహరించిన తీరును కూడా ఈ పత్రిక విమర్శించింది

హంగరీలో మళ్లీ ఉరిశిక్షలు నిర్బంధాలు

వియన్నా, అక్టోబరు 29 హంగరీలో మళ్లీ ఉరిశిక్షలు, నిర్బంధాలు, విచారణలు ప్రారంభమైనాయనిహంగరీ నించి ఇక్కడికివచ్చే వార్తాపత్రికలవల్ల తెలుస్తున్నది ఇస్తాన్ పాల్కి, వర్కాస్ కొలంపాల్, ఇస్తాన్ పెలో అనే ముగురు విప్లవ వ్యతిరేకులను ఉరితీశారని ఒక హంగరీ స్థానికపత్రిక వ్రాసింది ఈ ముగురు గతసంవత్సరం అక్టోబరులో ఒక కమ్యూనిస్టు అధికారిని హత్యచేశారని ఆరోపణచేశారు మరి ఒక టోట్ లాస్లో నాగీ అనే విప్లవ వ్యతిరేకిని కూడా ఉరితీశారని పైస్థానిక పత్రిక తెలియజేసింది

అరుసరు కమ్యూనిస్టు వ్యతిరేకులను 6మందిలోని 15 సంవత్సరాల వరకు శిక్షలు విధించారట.

టర్కీలో అల్లర్లు

ఇద్దరి మరణం: రిపబ్లికన్ల చర్య

ఇస్తాంబుల్, అక్టోబర్ 29 దక్షిణ టర్కీలోని కయయాకపిలో, ఇవాళ రాత్రి రిపబ్లికన్‌పార్టీ అనుయాయులకి చెలరేగి మేయర్ కార్యాలయంపై దాడిచేసి రికార్డులు ధ్వంసంచేశారు ఈ అల్లర్ల లోఒకపోలీసు కాన్‌స్టేబుల్, ఆరేళ్ళపిల్లవాడు మరణించారు. 7 గురు గాయపడ్డారు

పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు సైన్యాన్ని నియోగించడమైందని, 55 మందిని సైన్యం అరెస్టుచేసిందని టర్కీ అంతరంగికశాఖ ఇవాళ ప్రకటించింది. డెమొక్రటిక్ పార్టీ భవన కార్యాలయంపై కూడా దాడిచేసి, కార్యాలయానికి నిప్పంటించారు, కొన్ని అతి వారంక్రితం ఎన్నికైన డెమొక్రటిక్ ప్రతినిధులపై కూడా దాడి జరిగింది

గవర్నరేట్ ఎన్నికలలో డెమొక్రట్లకు 70781 ఓట్లు, రిపబ్లికన్ పార్టీకి 70550 ఓట్లు వచ్చి, అక్కడి ఎన్నికల పద్ధతి ప్రకారం మొత్తం 10 స్థానాలు డెమొక్రట్లకే వోటయిందంతో, డెమొక్రట్లు మోసంచేసి గెలిచారని, రిపబ్లికన్లు ఆరోపించారు

"న్యాయం జరగాలి"అనికోరు

గొల్లపల్లి వద్ద మేకలేరుపై ఆనకట్ట

రైతు మహాసభ విజ్ఞప్తి: రాయబారంపంపనిశ్చయం

మోక్షాపేట, అక్టోబరు 24 : మేకలేరు రిజర్వాయరు ప్రాంత రైతు మహాసభ శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డి అధ్యక్షతన జరిగింది

అధ్యక్షులు మాట్లాడుతూ పూడిలి తాలూకాలోని ముఖ్యమైన పనులలో మేకలేరు ఒకటనీ, ఇది ఏడాది పూడ పుణ్యా, ప్రజలపాలుచుందనీ, గొల్లపల్లి వద్ద ఆనకట్టకట్టి రిజర్వాయరు నిర్మిస్తే 500 ఎకరాలు పారుచేసుందనీ చెప్పారు రవాణా, విద్యా, వైద్య, పారిశ్రామికాలయా ప్రాంతంలో ఏమాత్రం జాగుండ లేదన్నారు మేకలేరు రిజర్వాయరు పని వెంటనే ప్రారంభించాలనీ, శిస్తులు మాఫీ ఇవ్వాలనీ కోరారు

శ్రీ రామి రెడ్డి, శ్రీ అల్లూరి రెడ్డి, మాట్లాడుతూ రోడ్డు పనులకు, బావుల త్రివ్వకానికీ, శ్రమదానం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు

మేకలేరు రిజర్వాయరు నిర్మాణానికి అభ్యర్థించడానికి ప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్లాలని నిశ్చయించారు

పేద గర్భవతి హైస్కూలు, రాజమండ్రి

శుక్రవారీయల్ కోర్టులు బోధించుటకు పార్టుహోండ్, టైప్ రైటింగులలో పూర్తి యోగ్యతలు గల కమర్షియల్ ఇన్‌స్ట్రక్టరు వెంటనే కావలెను స్త్రీ అధ్యర్థి అయినచో ప్రత్యేక దూపబడును పురుషులైనచో, బలహీన అయిదు గంటల పై బడినవారి దరఖాస్తు చేయవలెను లోకల్ బోర్డు స్కూల్సు, గవర్నమెంటు రేటు ప్రకారం డి ఏ యివ్వబడును, ప్రిన్సిపాల్ గారికి దరఖాస్తులు పంపవలెను.

ఆఫీసు ఆఫ్ ది కాంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా

పదవుల ప్రకటన

1957 సెప్టెంబరు 30 తేదీగల ఆంధ్ర పత్రిక 2 వ పేజీ 1 వ కాలములోని DA-629(1) ప్రకటనలో అధ్యర్థులకు "1-8-57 తేదీకి గరిష్ట వయోపరిమితి 25 సంలు" అని ప్రకటింపబడినదానిని 1-8-58 తేదీన 25 సంలు వయస్సుకు మించి యుండకూడదు అని చదువుకొనగలరని తెలియజేయడమైనది. ఇట్లు ఎస్. రామచంద్రమూర్తి, సెక్రటరీ, ఆఫీసు ఆఫ్ ది కాంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ.

టెండరు నోటీసు

ఏలూరు మునిసిపాలిటీ

ఏలూరు మునిసిపాలిటీ, మునిసిపల్ కమీషనరుగారు, 1957-58 సంలమునకు మునిసిపాలిటీకి అవసరమైన పాయు భూగా తొట్లు (పైప్ హుయిల్ బిన్స్) కొనుగ చేయుటకు 11-11-57 తేదీ పూ॥ 4-00 గంటలవరకు సీలుచేసిన టెండర్లు బాక్సులు చేసికొనెదరు బాక్సు పైన టెండర్లను అదే దినము పూ॥ 4 30 గంటలకు తప్పక హాజరైయున్న టెండరర్ల సమక్షమున తెరిచి పరీక్షింపబడును. వివరములు గల టెండరు ఫారములు మునిసిపల్ ఖజానాలో పెట్టు 1 టికి రు 1/- వంతున చెల్లించి పొందవచ్చును

టి. కమలవిన్నమ్,
కమిషనర్,
మునిసిపల్ హెల్తు ఆఫీసు, ఏలూరు.

టెండరు నోటీసు

కవుతరం పంచాయితీ ఆఫీసు, కృష్ణా జిల్లా

ఈ దిగువ నుదహరింపబడిన పనులు కొయుటకు 7-11-57 తేదీ పాయింత్రం 5 గంటల వరకు కవుతరం పంచాయతీ ఆఫీసులో సీలు చేయబడిన టెండర్ల పిర్తిలమెన ఫారములో శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడును టెండర్లు అదే రోజు పాయింత్రము 4-00 గంటలకు తెరువబడును టెండరు ఫారములు తిరిగి 1-0-0 చొప్పున పంచాయతీ ఆఫీసునుండి పొందవలెను. టెండరు షరతులు తిరిగి వివరములు ఆఫీసుపని చేయు కాలంలో తెలుసుకోవలయును

1 కాసూరి వెంకటచలపతయ్య పిధికి క్వారీ రబ్బీషు చేయుట రు 2500/-
డిపాజిట్టు రు 125/-

2 బొబ్బా పద్మనాభయ్య పిధికి క్వారీ రబ్బీషు చేయుట. రు 2150/-
డిపాజిట్టు రు 107 50

3 స్కూలుకు కొరకు పిధి M T రోడ్డు నుండి జానకిరామయ్య చేరువు వరకు క్వారీ రబ్బీషు చేయుట. రు 8250/-
డిపాజిట్టు రు 162-50

కూ॥:—పై పనులు రెండు మాసములలో పూర్తి చేయవలయును.

(సం) కోట పాండురంగారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
పంచాయితీఆఫీసు, కవుతరం 27-10-57

షెనాయ్ నగరంలో సాయి మంటపం

స్వామికేశవయ్య కృషి

మద్రాసు, అక్టోబరు 29 : సుమారు రెండు వేలమంది ఈనెల 8 వ తేదీన షెనాయ్ నగరంలో సమావేశమై శ్రీ సాయిబాబా సమాధిదినం జరిపారు సభకు శ్రీ ఎస్ రామస్వామిశాస్త్రి అధ్యక్షత వహించారు

స్వామి కేశవయ్య తమ్రపుకు సందేశం ఇస్తూ దేశంలో సాయిబాబా అంటే భక్తిప్రపత్తులు పెన్నబారు అనేక లక్షల మంది పుణ్యాత్మనీ, మానవతోటిని ప్రేమించాలనీ, భగవంతుడు సర్వాంతరవ్యాపి అనేదే సాయిబాబా సందేశసారమన్నారు

ఉపరాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్, బొంబాయి గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశా, రక్షణశాఖాధ్యక్షుడు శ్రీ ఓబుళంపల్లి పుల్లారెడ్డి, స్వామి రామేశ్వరానంద, స్వామి రామదాసు, శ్రీహోలాహార్వి సీతారామరెడ్డి ప్రభృతులు పంపిన సందేశాలను నగరపాలక సంఘం ఉపమేయర్ శ్రీయన్ శంకరన్ చదివి వినిపించారు

స్వామి కేశవయ్య మాట్లాడుతూ మోక్షసాధనకు భక్తియోగం సులభమైన బాట అని అన్నారు ఒకరినొకరియందు మానవతోటియందు ప్రేమ చూపించటమే భక్తియోగం అని స్వామీజీ చెప్పారు

శ్రీ బండి శ్రీ హరిరావుబాయుడు తన ఉపన్యాసంలో తాము ఇన్‌స్పెక్టరుజనరల్ (రిజిస్ట్రేషన్)గా వుండగా అప్పుడు పబ్లిక్ రిజిస్ట్రారుగా పనిచేస్తున్న స్వామి కేశవయ్యతో గల పరిచయాన్ని జ్ఞాపకంచేశారు ఉద్యోగిగా మారాడాక్రీ కేశవయ్యకు నిజాయితీకీ, దుఃఖప్రపన్నకు మంచిపేరు వుండేది సింధను తీసుకున్నకొలదీ ఆయన ఆధ్యాత్మికచింతనలో ప్రశాంతతకాలం గడుపుతున్నందుకు చాలా సంతోషంగా వుందనీ పర్యమత సంధేశారమే సాయిబాబా సందేశం పరిపూర్ణ భక్తుల ద్వారా మోక్షం సంపాదించుకోవలసిన బాధ్యత ప్రజలపైన వుంది అని శ్రీహరిరావు నాయుడు అన్నారు.

తాను స్వామీజీ ప్రథమ శిష్యగణంలో చేరకున్నా, గత ఏడుఏళ్ళనుండి తప్పకుండా ప్రతిసంవత్సరం ఆరాధనకు హాజరవుతున్నానని ప్రెసిడెన్సీ కళాశాలకు చెందిన డాక్టరు కృష్ణన్ తెలియజేశారు

సాయిబాబా జీవితాన్ని చూస్తూ వుంటే భక్తులపట్ల స్వామి కేశవయ్య అనుసరించే మార్గంలో రెండు అంశాలు విలక్షణంగా కనిపిస్తున్నాయి ఒకటి సాయిబాబా నిలయంలోని ప్రశాంతత మానవ పౌర్వల్యం తెలిసినందున కేశవయ్య మొదట్లో కొన్ని బాగా ప్రయోజనాలను ఎరగా పెట్టి భక్తులను ఆకర్షించి వారిని ఆధ్యాత్మికత మార్గంలో పెడతారు. రెండవది మారిచ్చే బహుమతులు పలవో భక్తులకు తమ తమ వృత్తులను, కుటుంబ, సంఘ భక్తులను, విధులను పాటించాలని స్వామి కేశవయ్య సలహా ఇస్తూ వుంటారు ఆధ్యాత్మిక అభ్యున్నతికి ప్రపంచిక పాఠ్యం పుస్తకాలనీ రెంటినీ ఉన్నతిస్థాయిలో సమన్వయం చేయాలని మారి అభిప్రాయం 'జాగ్రత్త మీరు ఏమి చేసేది మాకు తెలుసూ వుంటుంది' అని స్వామీజీ తిరగు అంటూ వుంటారు తన బోధన భక్తులకు నిర్వర్తించింది ఒక హెచ్చరికగా, సూచనగా వుంటాయి. తన బాధ్యతను వహించి అనేక సమస్యల పరిష్కారానికీ, నైతిక, ఆధ్యాత్మిక పునరుద్ధరణకు నిష్కాముడిగా చేస్తున్న స్వామీజీకి కృతజ్ఞత చెప్పకుండే అవకాశం లభించినందుకు ఆనందంగా వుంది" అని డాక్టరు కృష్ణన్ అన్నారు

తిరువాళ్ శ్రీ రామచంద్రనాయుడు మాట్లాడుతూ మనవిధానాలను, దుఃఖాలను పూర్తి పాలు పోగొట్టి ఆ మహాశక్తి అనుగ్రహాన్ని పొందేందుకు స్వామీజీకి కృతజ్ఞత తెలుపవలసి వుంటుం దిన్నారు స్వామి కేశవయ్యకు ఈ కార్యనిర్వహణకు అవసరమైన శక్తిని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను ఇక్కడ చేసినవారందరూ దాదాపు ప్రతివారం పూజకు వచ్చేవారే అందువలన వారంటే మీకే స్వామి కేశవయ్య గూర్చి తెలిసి వుంటుంది సర్వజనయోక్షేమకాలను రూపొందించి నడిపే దివ్యశక్తి ప్రభావంతో ఆయన పనిచేస్తున్నారు గొందులు అయివుండి హిందూ ముస్లిం భక్తుల చేతులో పెరిగి బాబాపర్వం తెలుసుకున్నారు అజ్ఞానంగా వుండి కపాలపర ఏమిలభిస్తుందో తెలుసుకొని భక్తుడుగా మానవసేవ చేశారు ఆయన జీవితం అనేక సంవత్సరాలుగా ప్రజలకు మార్గదర్శిగా వుంది తిరుపతిలో ఏడుకొండలవాడి సన్నిధిన మనశ్శాంతి ఆధ్యాత్మికరక్షణ వుంటుంది అల్లాగే స్వామి కేశవయ్య మందిరంలో శాంతి కనిపిస్తుంది అన్నారు

ప్రతిసంవత్సరం శాంతి సభయందు తన అనుభూతిని గూర్చి శ్రీ పొన్నయ్య చెప్పారు.

శ్రీ ఎస్ రామస్వామిశాస్త్రి అధ్యక్షోపన్యాసంలో సాయిబాబాకు స్వామి కేశవయ్యకు భక్త్యంజలి సమర్పించారు.

భగవంతుడు సర్వాంతర వ్యాపి సర్వేశ్వరుడు సర్వజ్ఞుడు విద్యుద్భక్తి అంటూవుంది అయితే దానిని సాధించి ఒకసారి చెప్పి తీగలద్వారా పంపి మీట నొక్కితేగాని కనబడదు భగవంతుడు అంతటా వున్నాడు. సాకారోపాసన ద్వారానాని ఆయన పేర్కొన్నారు. అల్లాగే అవిరళుండు దానని మనం చేస్తుంగా మారి పర్శించినదులు చరస్సల్లో పారివస్తుడు చూడగలుగుతున్నాం అప్పుడుగాని పంటలు పండించి లాభం పొందలేకుండా పున్నాం అల్లాగే భగవంతుని సాన్నిధ్యం చేరటానికి గురువు అవసరం భగవంతుని సమ్మేళనాన్ని గురువు కూడా సమ్మేళి గురువును విశ్వసించిన వారికే శాస్త్రాల్లోని రహస్యాలు అవగతమవుతాయి ఈ ప్రపంచం కాపడికుండలవలె సుఖదుఃఖ సమన్వయం ప్రపంచాన్నంతా మట్టి గల్గినవారు మహాకావ్యాలు లేకుండా ప్రతుకగలరేమో కాని మానవజీవితం పచ్చినప్పుడు జాతి జీవితయాత్రకి పచ్చిపట్టుగా పురటుపడి జాతి చిత్రం మారిపోతుంది భగవదనుభవాన్ని పొందినవారే ఈ సంసార సాగరాన్ని తేలికగలరని తిరుపతి పాట అన్నారు కేవలం పరవశంవల్ల మోక్షం రాదని ఆదిశంకరులు చెప్పారు: గురుభక్తి, దైవభక్తి వుంటాయి భక్తవాలి ఆదిశేషుడు దాన్ని గురుభక్తితో, దైవభక్తితో చదవ వలసి మహాపవిత్రమైనదికనుక మాడుమహా సమాధి దినంలోనికి తీసుకొనటంగోప్పవిషయమని తమ సంతోషం జరగాలని పేర్కొన్నారు. వర్షం ఎల్లా అందరికీ సహాయం చేస్తుందో సత్పురుషులు కూడా యా సత్ప్రవర్తనతో సహాయపడతారు. దైవీబలంకూడా భక్తి వుంటేనే భగవంతుని చేరగలరని చెప్తోంది: భక్తిముందు ధనం, చదువు పనికిరావు మహాత్ములంతా భక్తిని చేర్చారు పవిత్రదశల్లో భక్తిని అలవర్చుకోవాలి పాయిబాబా 88 ఏళ్ళ క్రిందట సమాధి పొందారు. ఆయన భగవంతుని యందు నమ్మకం, మానవతోటియందు ప్రేమ వుంచారాన్నారు." అని తాను స్వామి శాస్త్రి చెప్పారు

శ్రీ టి పురుషోత్తం, మేనాజరు పక్కరంలో మండపం నిర్మాణానికి భక్తులకు ప్రభుత్వం తోడ్పడగలదని ఆశించారు.

శ్రీ టి దుగనల్లరాయ పిళ్లే సందర్భము లర్పించారు ఆ తిరువాళ్ స్వామి కేశవయ్య భక్తులకు ప్రసాదం పంచి పెట్టారు.

ద్రవిడ భాషల పరిశోధన

డాక్టరు హెన్రీ గ్లీసన్ సూచన

అన్నామలైనగరం, అక్టోబరు 28 : భాషా సమన్వయం, భాషల పరస్పర సంబంధం, ఒకభాషపై మరొకభాష ప్రభావం గూర్చిన పరిశీలనకు, పరిశోధనకు తమిళనాడు చక్కటి పరిశోధనా కేంద్రం కావలదని అమెరికన్ భాషాశాస్త్రజ్ఞుడు డాక్టరు హెన్రీ గ్లీసన్ చెప్పారు.

సెప్టెంబరు 27 నుండి ఇక్కడ అన్నామలై విశ్వవిద్యాలయం, భారత భాషాసంస్థ, పూనా దక్కన్ కళాశాల పరిశోధనాకేంద్రం ఆధ్వర్యాన జరుగుతున్న భాషాగోష్ఠిలో డా॥ గ్లీసన్ విడ్కోలు ప్రసంగం చేశారు. గోష్ఠిలో అమెరికా, భారత్, పాకిస్తాన్ నుండి అనేకమంది ప్రాథమిక పరిశోధకులు పాల్గొన్నారు. ఈ విడ్కోలు ఉత్సవానికి అన్నామలై విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ టి యం పారాయణస్వామి పిళ్లై అధ్యక్షతవహించారు

తమవాడులో ప్రక్క ప్రక్కనే ఏకభాషా గ్రామాలు వుంటూ పరిశోధనకు అనువుగా ద్విభాషా, త్రిభాషా ఖండాలు అనేకం వున్నాయని డా॥ గ్లీసన్ అన్నారు.

"ఈ భాషలు తమిళంతో పల్లా పట్టు కాటు అయినవి, ఇతర భాషలవల్ల తమిళం ఎంతవరకు మారింది పరిశోధించటానికి ఏ విధమైన పాఠ్యపుస్తకాలు లేవు. ద్విభాషా ప్రాంతంలో నివసించే ఏకభాషా ప్రాంతంలోని తమిళులకు కల లేదాను కూడా పరిశీలించవచ్చును ఒక భాష మరొక భాష ప్రాబల్యాన్ని ఏవిధంగా తట్టుకోగల్గింది కూడా గమనించవచ్చును. ఇక్కడి పుస్తకాలు చిన్న చిన్న ద్విభాషా పాఠాలు మరెక్కడా లేవు అన్నామలై విశ్వవిద్యాలయం ప్రారంభించిన ద్రవిడ భాషాశాస్త్ర విభాగం భాషా పరిశోధనకు చక్కటి కేంద్రం కావలదని ఆశిస్తున్నాను ప్రాచీన పత్రాలు, శిలాసంబంధమైన ఇరుసు పొరుసు భాషలు తప్ప ప్రాచీన తమిళం మాయమైంది. సరిగ తమిళాన్ని, దానికి దగ్గరిగావున్న ఇతర భాషల పరిశోధన ద్వారా ప్రాచీన తమిళంగూర్చి అమూల్యమైన భాగ్యగట్టా సేకరించే అవకాశంవుంది మాత్రంగా పరిశీలించవలసిన కొన్ని భాషలు అంటు బాటులో లేవు మళయాళం తమిళానికి సోదరభాష మళయాళం గూర్చి తెలియాలంటే ప్రాచీన తమిళం గూర్చిన పరిజ్ఞానం తెలియకుండా మళయాళం గూర్చి తెలియాలంటే ప్రాచీన తమిళం గూర్చిన పరిజ్ఞానం తెలియకుండా మళయాళం గూర్చి తెలియకుండా మళయాళం దగ్గర అంటూ మరి కొంత మంది మళయాళానికి దగ్గర అంటూ మరి కొంత మంది తమిళం, మళయాళానికి మధ్యస్థంగా వుండవచ్చు అందువలన అని ద్రవిడ భాషా పరిశోధనకు బాగా ఉపయోగిస్తాయి పరిశోధనలో అనేక ప్రాచీన విషయాలు కూడా బయటపడతాయి" అని డా॥ గ్లీసన్ అన్నారు

పాకిస్తాన్ పాలన ద్వారానాని ఆయన పేర్కొన్నారు. అల్లాగే అవిరళుండు దానని మనం చేస్తుంగా మారి పర్శించినదులు చరస్సల్లో పారివస్తుడు చూడగలుగుతున్నాం అప్పుడుగాని పంటలు పండించి లాభం పొందలేకుండా పున్నాం అల్లాగే భగవంతుని సాన్నిధ్యం చేరటానికి గురువు అవసరం భగవంతుని సమ్మేళనాన్ని గురువు కూడా సమ్మేళి గురువును విశ్వసించిన వారికే శాస్త్రాల్లోని రహస్యాలు అవగతమవుతాయి ఈ ప్రపంచం కాపడికుండలవలె సుఖదుఃఖ సమన్వయం ప్రపంచాన్నంతా మట్టి గల్గినవారు మహాకావ్యాలు లేకుండా ప్రతుకగలరేమో కాని మానవజీవితం పచ్చినప్పుడు కావ్య జీవితయాత్రకి పచ్చిపట్టుగా పురటుపడి కావ్య చిత్రం మారిపోతుంది భగవదనుభవాన్ని పొందినవారే ఈ సంసార సాగరాన్ని తేలికగలరని తిరుపతి పాట అన్నారు కేవలం పరవశంవల్ల మోక్షం రాదని ఆదిశంకరులు చెప్పారు: గురుభక్తి, దైవభక్తి వుంటాయి భక్తవాలి ఆదిశేషుడు దాన్ని గురుభక్తితో, దైవభక్తితో చదవ వలసి మహాపవిత్రమైనదికనుక మాడుమహా సమాధి దినంలోనికి తీసుకొనటంగోప్పవిషయమని వారు తమ సంతోషం జరగాలని పేర్కొన్నారు. వర్షం ఎల్లా అందరికీ సహాయం చేస్తుందో సత్పురుషులు కూడా యా సత్ప్రవర్తనతో సహాయపడతారు. దైవీబలంకూడా భక్తి వుంటేనే భగవంతుని చేరగలరని చెప్తోంది: భక్తిముందు ధనం, చదువు పనికిరావు మహాత్ములంతా భక్తిని చేర్చారు పవిత్రదశల్లో భక్తిని అలవర్చుకోవాలి పాయిబాబా 88 ఏళ్ళ క్రిందట సమాధి పొందారు. ఆయన భగవంతుని యందు నమ్మకం, మానవతోటియందు ప్రేమ వుంచారాన్నారు." అని తాను స్వామి శాస్త్రి చెప్పారు

శ్రీ టి పురుషోత్తం, మేనాజరు పక్కరంలో మండపం నిర్మాణానికి భక్తులకు ప్రభుత్వం తోడ్పడగలదని ఆశించారు.

శ్రీ టి దుగనల్లరాయ పిళ్లే సందర్భము లర్పించారు ఆ తిరువాళ్ స్వామి కేశవయ్య భక్తులకు ప్రసాదం పంచి పెట్టారు.

రాష్ట్రవార్తలు

అనకాపల్లి

పట్టణ జనసంఘం ఆధ్వర్యాన ఇటీవల గాంధీమార్కెట్టులో బహిరంగసభ జరిగింది అఖిలభారత జనసంఘ కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషి, కాంతికుల సమన్వయమూర్తి, పండర్వ ప్రణాళికలనుగూర్చి, గోవామన్వయమూర్తి ప్రసంగిస్తూ ప్రభుత్వ విధానాలను విమర్శించారు (స్వ వి)

తుని

కాజాపారి ఉన్నతపాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇటీవల విశ్వరాజ్యసమితి దినోత్సవం జరుపుకున్నారు ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి వెంకటరత్నం అధ్యక్షతన సభ జరిగింది. "సమితి అందరికీ క్షేమంకోసం పాటుపడుతోంది" అనే విషయంపై విద్యార్థులకు బాగ్యాదపోటీ జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూడా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు

అమలాపురం

గోష్ఠిసంఘం యానమాస్థాన ఇటీవల విశ్వరాజ్యసమితి దినోత్సవం ఏర్పాటైంది శ్రీ జి వి సుబ్బారావు, శ్రీ పి వి అవధాని "సమితి-మానవుని హక్కులు" అనే విషయంపై వ్యాసం చదివారు. సభాధ్యక్షుడు గత మూడు శతాబ్దాలలో జాతీయ అంతర్జాతీయ భావాలు ఏలా అభివృద్ధిచెందాయో వివరించి సమితి నిర్వహించవలసినదనిని తెల్పారు (స్వ వి)

సందిగోమ

విశ్వరాజ్య సమితి దినోత్సవం సందర్భంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల బాయకశ్వాన ఈనెల 24 వ ఊరేగింపు జరిగింది రెడ్ క్రాస్ సంఘం, సేవాసమాజం ఆధ్వర్యాన శ్రీ పి వి రాజారావు ఉమామహేశ్వరరావు అధ్యక్షతన సభజరిగింది: పిల్లలకు పలకలు బలపాలు బహుమతులు రంగారావు పంచిపెట్టారు. శ్రీ షేక్ బాబు ప్రసంగించారు

పెదపులివర్రు

ఉన్నతపాఠశాలలో హిందీ సమితి అధ్వర్యాన పాఠ్యశాలసమితి శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు ఈనెల 16 వ ప్రారంభోత్సవం చేశారు సభకు ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి వెంకటప్పయ్య అధ్యక్షత వహించారు శ్రీ మహమ్మదీన్ లక్ష్మీనారాయణ పరిచయ వాక్యాలు పలికారు శ్రీ విష్ణుగడ్డ రామకోటేశ్వరశాస్త్రి పద్యాలు చదివారు శ్రీ పెనులింట సీతారామయ్య ప్రసంగించారు

మచ్చిపాడు

సమాజాభివృద్ధి కార్యక్రమాలు అధ్వర్యాన విశ్వరాజ్యసమితి ఉత్సవం జరిగింది. అభివృద్ధి శాఖోద్యోగి శ్రీ పి ఎల్ కాంత పరిశోధనకరం చేశారు సభకు ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు శ్రీయతులు పి సుబ్బారావు, పి రామయ్య గారలు ప్రసంగించారు

ఒంగోలు

జాతీయ కళాపాఠశాల తల్లిదండ్రుల సమావేశం- ఉత్సవం సభ జరిగింది శ్రీ పి వి రామారావు అధ్యక్షత వహించారు కార్యదర్శి శ్రీ కె శ్రీనివాసశాస్త్రి నివేదిక చదివారు. శ్రీయతులు టి జయ్యరుదాసు, పి వి శాస్త్రి గారలు ప్రసంగించారు. బహుమతులను శ్రీమతి ఇందిరా ప్రకాశరావు పంచిపెట్టారు పాఠశాల ప్రధానోపాధ్యాయిని కుమారి పి. డాక్టీ మోసెస్ వందనసమర్పణ చేశారు

చిత్తూరు

జిల్లా రహదారులశాఖ ఇంజనీరు శ్రీ ఎస్ రిత్నారావు నాయుడు పదవీ విరమణ పొందినందుకు ఇటీవల వీడ్కోలు సభ జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ కె పి రాజగోపాల అయ్యంగార్ వీడ్కోలు విందుచేశారు. శ్రీయతులు కె రామస్వామి అయ్యరగారు, కాంతానందస్వామి ప్రసంగించారు.

అనకాపల్లి

పరస్పర్యత పాఠశాలలో ఈ నెల 20వ తేదీన సాహిత్య గోష్ఠి జరిగింది శ్రీ కూచి సూర్యప్రకాశకర్మ తన రచనలలో కొన్ని చదివి వినిపించారు శ్రీయతులు ఎ ఎల్. నరసింహం, వాసా సుబ్రహ్మణ్యం ప్రసంగించారు

గుడివాడ

ఆంధ్రబ్యాంకు మేనేజరు శ్రీ యేలేశ్వరరావు కృష్ణమూర్తి ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక సంస్థ పాలకవర్గ ఉద్యోగిగా బదిలీఅయిన సందర్భంలో పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ మున్నబారి బ్రహ్మానందం వీడ్కోలు సభ ఏర్పాటుచేశారు శ్రీ కామధేనుద్ర మూర్తి సుగుణగానాలను పలువురు ప్రశంసించారు

రాజమండ్రి

శ్రీ జాతీ రామకృష్ణుని పాండురంగ మాహాత్మ్యం అనే అంశంపై గౌతమీ గ్రంథాలయంలో శ్రీ చెరుకుపల్లి జయదక్షిణ్మూర్తి ప్రసంగించారు శ్రీ బుద్ధవరపు సూర్యనారాయణమూర్తి మాట ప్రసంగించిన తిరువాళ్ గ్రంథాలయ కార్యదర్శి శ్రీ కె వెంకట రామలింగరావు వందన సమర్పణ చేశారు

కాకినాడ

జిల్లా కలెక్టరు శ్రీ ఎ కృష్ణస్వామి అధ్యక్షతన జరిగిన సభలో తిరుపతి మొత్తాలను నిలచేసే పథకానికి విరివిగా డెబ్బు ఇవ్వవలసినదిగా ప్రజలకు రెవిన్యూబోర్డు మొదటి సభ్యుడు శ్రీ ఎం. ఎం సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు.

విజయవాడ

సాయిబాబా దేవస్థానం పాలకవర్గం ఆధ్వర్యాన ఈనెల 24 వ పాటకచేరీ, పాట్లగ ప్రదర్శనలు జరిగినవి శ్రీ ఆర్ రామారావు, శ్రీమతి బాలాత్రిపుర సుందరి పాటకచేరీ చేశారు. కుమారి విజయ పాట్యం చేసింది

బాపట్ల

ఎ వి ఎన్ ఉపాధ్యాయుల శిక్షణ పాఠశాలలో విశ్వరాజ్య సమితి ఉత్సవం జరిగింది శ్రీ ఎస్ జార్జి అధ్యక్షత వహించారు శ్రీయతులు మంత్రి వాది సత్యనారాయణ, కె ఎస్ జేవిడ్, జి కామ్యూల్, భారతుల రాధాకృష్ణమూర్తి, మద్దులూరి రామకృష్ణగారలు ప్రసంగించారు

బందరు

తహసీల్దారు శ్రీ పమిడిమర్రుల సీతారామయ్య పంతులు ఉద్యోగ విరమణ సందర్భంలో కాలూకా గ్రామోద్యోగుల సంఘం విందుచేసింది సభకు కాలూకా గ్రామోద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు

కొవ్వూరు

శ్రీ చైతన్య మహాధ్యక్షుడు శ్రీ త్రిదండిస్వామి శ్రీ భక్తి విలాసతీర్థ మహారాజా ఈనెల 17 వ తేదీన ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠంలో చైతన్య ప్రభు సూక్తులను వివరించారు స్వామిజీకి శ్రీయతులు కేసిరాజు వెంకట నృసింహం ఆప్పారావు, పి రామలింగేశ్వరరావు గారలు స్వాగతం చెప్పారు స్వామిజీని సభికులకు శ్రీ నృసింహ బ్రహ్మచారి పరిచయం చేశారు

విశాఖపట్టణం

శ్రీ పీఠాపురాసుస్వామి ఆలయంలో పిఠాపురం కొత్తపురస్సురాలు శ్రీమతి శివపురం కాళ్యాణదేవి పంచకోలాలు రామాయణం హరికథ చెప్పారు చివరి రోజున అన్నదానం జరిగింది

చంద్రగిరి

మురగానపురం ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణా కేంద్ర ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి వెంకటేశం ఉద్యోగ విరమణ సందర్భంలో శ్రీ ఎస్ ఆర్ యోధ్యరామయ్య అధ్యక్షతన విడ్కోలు సభ జరిగింది ప్రధానోపాధ్యాయుని సామర్థ్యాన్ని పలువురు ప్రశంసించారు విద్యార్థి నాయకుడు వందన సమర్పణ చేశారు

కోరుకొండ

సమాజాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యాన హిందూ ప్రాథమికోన్నత పాఠశాలలో ఇటీవల విశ్వరాజ్యసమితి దినోత్సవం జరిగింది. కాకిపు వి వాత్సల్య కారి శ్రీ డి రామయ్య జాతీయపతాకాన్ని ఎగురవేశారు సుమిత్రా సంగీత మండలి కార్యదర్శిగా పనిచేస్తున్న కుమారి కె. వి. సత్యవతి సభకు అధ్యక్షత వహించింది. శ్రీయతులు డి. రామయ్య, ఏ మృత్యుంజయరావు సమితి ఆశయాలను వివరించారు విద్యార్థులు వినోద కార్యక్రమాలలో పాల్గొన్నారు పాఠశాల మేనేజర్ శ్రీ ఎం వెంకటాచార్యులు కీలక పనిచేశారు పాంథిక విద్యా శాఖోద్యోగిని కుమారి శారదకుమారి పిల్లలకు బహుమతులు పంచిపెట్టారు.

మైలవరం

బోర్డు ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సమితి దినోత్సవంలో గ్రామస్థులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆర్ సత్యనారాయణ సమితి ఆశయాలను వివరించారు శ్రీ ఎస్ ఆర్ నరసింహారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు శ్రీయతులు జగన్నాథరావు, కృష్ణమోహనరావు కూడా ప్రసంగించారు అనంతరం పిల్లలకు బహుమతులు పంచిపెట్టారు.

మార్కాపురం

జామ్మలమడుగు లో ఇటీవల శ్రీ అబ్దుల్ రహీం అధ్యక్షతన ప్రవక్త మహమ్మద్ జన్మదినోత్సవం జరిగింది శ్రీయతులు మహబూబ్ షేక్, అమానుల్లా ప్రభృతులు ప్రవక్త జీవిత విశేషాలను వివరించారు శ్రీయతులు అదంపాషాబ్, షేక్ అబ్దుల్ మహమ్మద్, ఎస్ ఎ హాబీబుల్లా మహమ్మద్ పండితులను పాటలరూపంలో పఠించారు సభికులకు విందు ఏర్పాటు జాతీయ యువజన సంఘం కార్యదర్శి శ్రీ హబీబ్ భాషా వందన సమర్పణం చేశారు (స్వ వి)

శ్రీకాకుళం (కృష్ణా)

పోరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి వి ఎస్ రమాపతరావులు ఇటీవల సమితి దినోత్సవం జరిగింది శ్రీయతులు డి. గోపాలకృష్ణయ్య, ఎస్ సూర్యనారాయణ, పి సీతారామయ్య ప్రసంగించారు

కొత్తపాలెం దగ్గర పెద్దపులి సంచారం

విజయనగరం, అక్టోబర్ 27 : కాలూకాలో నిన్నరాత్రి ఒక పెద్దపులి శ్రీ పాలేరు రామచంద్రుడు పశువుల కొట్టంలో ప్రవేశించి ఒక దూడను ఈడ్చుకుని వెళ్ళి రెండుతొడలు చీల్చి తినివేసింది వెంటనే దగ్గిరలోవున్న ఆవులోకి పరుగెత్తింది. మూలపాడు, గూడెం, పెదురువాడ, గ్రామాలలో యీనెలలో కేకపశువులను తుపులి చంపింది.

గ్రామస్థులకు, పశువులకు రక్షణ కల్పించాలని కాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తమిరి వెంకటాచార్యులు విజ్ఞప్తిచేస్తున్నారు.

లోకం ఉన్మాదగృహమయింది

రాధాకృష్ణన్ అభిప్రాయం

లక్నో, అక్టోబరు 28 : కొత్తి ఆలోచనలు, కొత్తి భావాలు తలలకు ఎక్కేటట్లు, విద్యార్థులు, ఎప్పుడు తమ మనస్సులను విశదంగా వుంచుకోవాలని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు ఒక ఉద్బోధచేశారు

లక్నో విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘాన్ని ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ తలలు అన్నారు కొత్తి భావాలను, ఆలోచనలను తలకు ఎక్కించుకుంటే, మనస్సు బలంగా వుంటుంది అది పెరగడానికి దోహదం ఏర్పడుతుంది మనస్సులను మూసివేసుకొని, మనం తెలుసుకున్నదే సత్యమైన దనుకోవడం కన్నా, ప్రమాదం ఇంక

పద్యవిద్యకు రూపమిచ్చి వాల్మీకి ఆదికవి అయినాడు

విశ్వనాథ సత్యనారాయణ ప్రసంగం

నరసాపురం, అక్టోబరు 28 వేదములలో ఛందస్సున్నా, రామాయణంలో పద్యవిద్యకు రూపమిచ్చి వాల్మీకి ఆదికవి అయినాడని స్థానిక కళాశాల లలితకళాసమితి ఉత్సవాలలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అన్నారు.

సభకు శ్రీ కాంపటి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ఇట్లా చెప్పారు "ఆధునిక కవులు స్త్రీని గురించీ, ప్రకృతినిగురించీ చమత్కారంగా, విచిత్రంగా ఎన్ని వర్ణనలు చేసినా - అసలీ వాల్మీకి ఎన్నడో కూర్చిపెట్టినవే మహోత్కృష్టమైన పద్య విద్యకు వాల్మీకి మనకు ప్రసాదించాడు, పన్నయ మహాభారతంలో మొదట హరిహరాద్వయ అని స్తోత్రంచేస్తూ, పద్యవిద్యకు అద్యుడు, గురువు అని వాల్మీకిని ప్రశంసించాడు పెద్ద విరుదు లేమీ ఇవ్వకుండా పద్యవిద్యకు మొదటివారని వాల్మీకిని పన్నయప్రస్తుతించాడు ఏకవి అయినా కవికి పూర్వశిక్షణలను తీసుకోకలసిందే కూర్పులో భేధం తీసుకు రావచ్చు తన వైలక్షణ్యం వల్ల నేకవిత్వానికి అందకుండాలు వస్తవి"

"రామకథకూడా వేదంలో పున్నది కల్పకల్పమునకూడ రామకథ మూలమే వాల్మీకి రచించిన రామకథకంటే భిన్నమైన కథన పద్మపురాణంలో ఉన్నది, వేదములలోనే భావములు లేవు వాల్మీకి పద్య విద్యకు రూపమిచ్చాడు. ఛందస్సుకూడా వేదంలో ఉన్నది,"

"మరి ఛందస్సు వేదములలోఉంటే వాల్మీకి ఏమి సృష్టించినాడు? పద్య విద్యను వేదములలోని పదములకూ, అర్థములలోని పదములకూ, అర్థము ఎట్లుమారునో పద్య విద్యవల్ల తెలియును వేదములలో వాక్యార్థము ప్రధానము కావ్యములలో శబ్దార్థము / ప్రధానము. వేదములలో అర్థము స్వరమునకు తగి భావించుము. శాస్త్ర భాషలో కావ్యాత్మ ప్రధానము. తిక్కన గొప్పతనానికి ఇదొక కారణము"

"లక్షణ గ్రంథాలను లాక్షణికులు ప్రశంసించారు వాల్మీకి ఉత్ప్రేక్షలకు అవధి లేదు. లక్షణ గ్రంథములను చదివినగాని పద్యవిద్య తెలియదు. పాశ్చాత్యులకు విద్య లేదు వారి లక్ష్యము ఏమ్ శ్రీస్తు లక్ష్యము వరకూ మాత్రమేపోగలదు భారతీయుల లక్ష్యము మోక్షసాధనమువరకూ పోగలదు అందుకు కాళిదాసు కావుంతలమే నిదర్శనము. అటువంటి గ్రంథ మింకా లేదు ఇంతవరకూ సృష్టిలో కాలేదు"

పిల్లల మనోప్రవృత్తులను శ్రీ వి వి కరసింహారావు వివరించారు "బడి పంతులు" జీవితగాథనూ, ఎంకిపాట అనూ పాడారు

శ్రీ సత్యనారాయణ కొన్ని స్థానిక వి పాటలను వినిపించారు. సమితి కార్యదర్శి శ్రీ ప్రసాదరావు కందన సమర్పణ చేశారు. (స్వ వి)

సోంపేట తాలూకా నుంచి కూలీల వలస

నిరోధించాలని రైతు మహాసభ విజ్ఞప్తి

సోంపేట, అక్టోబరు 24 తిలతంపర ఫిర్కా రైతు మహాసభ తిలతంపర గ్రామంలో నిన్న శ్రీ లాపన్యోదోరయి అధ్యక్షతన జరిగినది శ్రీ మన్న యుర్రయ్యవర్మ సభను ప్రారంభించారు.

సోంపేట తాలూకాను కరవు ప్రాంతంగా ప్రకటించి పనులు ప్రారంభించి రైతు కూలీలకు జీవనోపాధి చూపాలని, ఇతర ప్రాంతాలకు వలస పోవడం నిరోధించాని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఋణాల వసూళ్లు నెంబేళ్లవరకు బాయి దా వేయాలని క్రొత్తగా దీర్ఘకాలిక ఋణాలు ఎకరానికి రు 800 చొప్పున మంజూరు చేయాలని కోరుతూ తీర్మానించారు. పూడిగాం, కుంచరాళి మొదలగు నీటి వనరు లను వెంటనే ప్రారంభించాలని మూచిం చారు.

హరిజన క్రైస్తవుల హక్కుల రక్షణ

మంత్రి రంగారెడ్డి హామీ: సహకారానికి విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబర్ 26: ఆంధ్ర రాష్ట్ర వ్యవహారాల మంత్రి శ్రీ కొండ వెంకట రంగారెడ్డి యీ నెల 21 న ఆంధ్ర హరిజన క్రైస్తవ సంఘ సమావేశంలో మాట్లాడుతూ హరిజన క్రైస్తవుల హక్కుల రక్షణ కు తమ సహకారం ఎల్లవేళ ఉంటుందని హామీ ఇచ్చారు.

రాష్ట్ర శాసనసభ్యులు శ్రీ టి పురుషోత్తం (అధ్యక్షుడు) శ్రీ యస్ రాఘవయ్య (ఉపాధ్యక్షుడు) శ్రీ కె జాన్ (కార్యదర్శి) శ్రీ జి జార్జి (రికార్డింగ్ కార్యదర్శి) శ్రీ యస్. పాల్ (కోశాధికారి)

ప్రాథమిక విద్యపై యాజమాన్యం

కాకినాడ తాలూకా ఉపాధ్యాయుల విజ్ఞప్తి

కాకినాడ, అక్టోబరు 21: తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘ ప్రతినిధి మండలి స్థాయీ సంఘాల సమావేశం మొన్న ఉప్పులూరి సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగింది

ప్రాథమికోపాధ్యాయులకు పింఛన్ భీమా, వైద్యశాల కలిగించాలని వివిధ గ్రామాల పాఠశాలల్లోను పనిచేసే ఒక గ్రేడ్ ఉపాధ్యాయులకు సమాన వేతనాలు మంజూరు చేయాలని అన్ని ప్రాథమిక విద్యాలయములను ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ తీర్మానించారు. ఉద్యోగ విరమణ వయస్సు 60 కు పెంచాలని కోరారు రెండేళ్ళు పనిచేసిన ఉపాధ్యాయులకు క్లాయం చేసి ఇంక్రిమెంటు హాంకీ అర్హత ప్రకటించాలని స్థానిక సంస్థలను ఆదేశించవలసిందిగా ప్రభుత్వానికి సూచించారు

ప్రాతిపదిక విద్యావ్యాప్తి: రాయచోటిలో గోష్ఠి

రాయచోటి, అక్టోబరు 27: ప్రభుత్వం ప్రాతిపదిక శిక్షణ పాఠశాలలో విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎ ఫణేంద్రుడు నేడు ప్రాతిపదిక విద్యా విషయిక గోష్ఠి ప్రారంభం చేస్తూ ద్వితీయ ప్రణాళికలో ప్రాతిపదిక విద్యా ప్రచారానికి చాలా అవకాశాలు కలిగించారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సహకారమిస్తాయనీ చెప్పారు. ప్రతినిధులు వివిధ సమస్యలు చర్చించి తగు సిఫార్సులు చేయవలసిందిగా కోరారు

ప్రతినిధులు ఆరు జట్లుగా విడిపోయి చర్చలు ప్రారంభించారు ఈ నెల 31 వరకు యీ గోష్ఠి జరుగుతుంది శ్రీ యం నాగేశ్వరరావు యీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఆంధ్రులు కన్నడులు ఐక్యతతో మెలగాలి

అదవాని, అక్టోబరు 26 జిల్లా యాంకాళ ఉపమంత్రి శ్రీ వి యస్ దాసార్కు మంత్రిత్వాలయం స్టేషన్ వద్ద కావన పథ్యులు శ్రీ ఖుస్సన్న, శ్రీ రంగన్న గౌడు, జిల్లా అధికారులు ఘన స్వాగతమిచ్చారు. మంత్రిత్వాలయ మనకు నిర్వాహకులు శ్రీ యస్ గురు రాజారావ్యులు మంత్రిని పూలమాలా లంకృతుని చేశారు. సంస్కృతి పాఠశాలను మంత్రి సందర్శించారు

శ్రీ వెంకోబాచార్యులు, శ్రీ నరసరాజాచార్యులు, పద్మావతక్రాలు సమర్పించారు మంత్రికి, వారి భార్యకు పట్టు శాలువ పట్టువస్త్రములు, ఇచ్చి సత్కరించారు

శ్రీ దాసార్ ప్రసంగిస్తూ ఆంధ్రులు కన్నడులు, కలసిమెలసి పుండాలని, అన్ని మతాలు, అన్ని జాతులు, ఏకసంగుని దృష్టిలో సమానమేనని చెప్పారు ఆంధ్రులు, కన్నడిగులు, తమకు గర్వకారణమైన విజయ నగర సామ్రాజ్య వైభవాన్ని స్మరించుకోవాలన్నారు. దేశసంక్షేమ కార్యకలాపాలలో అందరూ సహకరించాలని కోరారు.

మంత్రికి శ్రీయుతులు హెచ్ రామలింగా రెడ్డి, టి జి తిమ్మయ్య, బుస్సన్న, యం. పోతుప్ప, పి లోకరెడ్డి, హెచ్. వెంకటేశ్వరరావు, వీడ్కోలిచ్చారు.

బాప్టిస్ట్ ప్రచారక సంఘ సమావేశం

ఒంగోలు, అక్టోబరు 27 అమెరికా బాప్టిస్టు ప్రచారక కేంద్ర సంఘం (ఆంధ్ర) కిరి వ సమావేశం మూడు రోజులపాటు జరిగింది.

రెవ కె పి మూర్తి స్వాగతమిచ్చారు. మొదటిరోజు శ్రీ టి పురుషోత్తం స్వాగతమిచ్చారు. రెవ జి జార్జి, కె జోషయ్య ప్రార్థనలు నిర్వహించారు. రెవ కె. అబ్రహం సందేశమిచ్చారు.

రెండవరోజు శ్రీ జి రత్నం ప్రార్థనలు నిర్వహించారు శ్రీ యం వరప్రసాద్ శ్రీలో తరగతులు నిర్వహించారు. శ్రీ కె అబ్బులూ, శ్రీ జి జార్జి, శ్రీ పి పాల్, మూట్లాడారు రెవ యం. టి కె వార్షిక సందేశమిచ్చారు

మూడవరోజు శ్రీ జాన్ రైమన్ ఆదివారపు సమావేశం నిర్వహించారు. శ్రీ పి రవివర్మ చర్చిలో సందేశమిచ్చారు

మూడవ కార్యవర్గం ఎన్నుకున్నారు శ్రీ టి పురుషోత్తం (అధ్యక్షుడు) శ్రీ యస్ రాఘవయ్య (ఉపాధ్యక్షుడు) శ్రీ కె జాన్ (కార్యదర్శి) శ్రీ జి జార్జి (రికార్డింగ్ కార్యదర్శి) శ్రీ యస్. పాల్ (కోశాధికారి)

ధర్మాన్నిమర్చిపోయిన ఫలితం చిక్కులు

ఎస్. కె. డే. అభిప్రాయం

తిరుపతి, అక్టోబర్ 26 "సంపదను సంపాదించి, అదనంగా ఉన్న సంపదను అవసరం ఉన్న వారికు ఇవ్వడమే భారతీయ ధర్మం అధర్మాన్ని విస్మరించినందువల్లనే ప్రస్తుతం మనకు ఇన్ని చిక్కులు వచ్చినవి" అని తిరుచానూరు సభలో భారత ప్రభుత్వ సమాచారశాఖ మంత్రి శ్రీ ఎస్ కె డే అన్నారు

కేంద్ర మంత్రి పంటలో కోస్తా సభ సభాపతి శ్రీ ఎమ్ అనంతశయనం అయ్యంగార్, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ బలరామరెడ్డి, అభివృద్ధి శాఖ అసిస్టెంటు కమిషనర్ శ్రీ సింహాద్రి, పరిశ్రమలశాఖ సహాయ డైరెక్టరు శ్రీ వి సత్యనారాయణ, జిల్లా కలెక్టరు శ్రీ ఎ రామచంద్రారెడ్డి, హైదరాబాదులోని చిన్న పరిశ్రమల సంస్థ డైరెక్టర్ శ్రీ వి వరప్రయ్య మొదలైనవారు కూడా నిన్న తిరుచానూరు వచ్చారు

తిరుచానూరులో గ్రామసేవకుడి శ్రీ శ్రీ జే శంకుస్థాపన చేశారు. పంచాయితీ బోర్డు తిరుపతి కేంద్ర మంత్రి స్వాగత విసతి ప్రశస్తిని పంచాయితీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్ కృష్ణస్వామి సమర్పించారు తిరుచానూరులో ఒక ఆసుపత్రిని, శిశు సంక్షేమ కేంద్రాన్ని ఏర్పాటుచేయించ వలసినదిగా వినతిపత్రంలో కోరారు

సభికులకు శ్రీ జేసు లోక్ సభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ పరిచయం చేశారు ఇప్పుడు నిర్మించబడ్డ కన్న ధాన్యపు పద్ధతి సక్రమంగా వినియోగించుకోవలసినదిగా గ్రామస్థులకు విజ్ఞప్తిచేశారు తిరుచానూరు దేవాలయం ఎదుట గుమిగూడి విద్యుద్దీపాలు ఏర్పాటు చేయవలసినదిగా పంచాయితీ బోర్డుకు శ్రీ అయ్యంగార్ విజ్ఞప్తి చేశారు తాము ఉచితంగా ఇచ్చిన స్థలాన్ని ఈ మంచిపనికి ఉపయోగిస్తున్నందుకు సంతోషం ప్రకటించారు.

ఇంకా ఇంకా ఆస్తిని సంపాదించాలనే దృష్టేకాని, ఇతరులకు దానం ఇద్దామనే దృష్టి తక్కువవుతున్న ఈ రోజులలో ఈ స్థలాన్ని ఉచితంగా ఇచ్చినందుకు శ్రీ అయ్యంగారిని కేంద్ర మంత్రి ప్రశంసించి ఇట్లా చెప్పారు "మన దేశానికి పాశ్చాత్య దేశాలకూ ముఖ్యమైన తేడా ఇదే. బాగా సంపదను సంపాదించి దేశాభివృద్ధికి కొంత ఉచితంగా ఇవ్వడం తరతరాల భారతీయ ధర్మం అధర్మాన్ని మనం విస్మరించినందువలనే మనకు ఇన్ని చిక్కులు వస్తున్నవి భారతీయ సంస్కృతి అధారంగా దేశాన్ని పునర్నిర్మించ కారంభించాం విదేశాల నుంచి అనేకమంది మన దేశాలకు వచ్చి మన సంప్రదాయాలనూ, ధర్మాన్నీ అవగాహన చేసుకుని తమ తమ దేశాలలో ఈ సంస్కృతిలో కొంత చేర్చుకోడానికి ప్రయత్నిస్తున్నారు"

"సమాజాభివృద్ధి కార్యక్రమాలనేవి దేశమంతటిలోనూ సమానతలను కాపాడేందుకు ఉద్దేశించినవి ఏవో కొన్ని సౌకర్యాలు కావాలని మీరు అడిగారు ఆయా పనులకు పరిసర గ్రామాలవారికు కూడా కలుపుకోవాలి ప్రభుత్వం తప్పకుండా సహాయపడుతుంది"

ఈ సభ తిరువాళ మహిళా సమాజం ఆధ్వర్యంలోని ఆటవస్తువుల ఉత్పత్తి కేంద్రాన్ని కేంద్రమంత్రి చూచారు

పాపాబాయుడుపేట గ్రామంలో కేంద్రమంత్రికి ఇతరులకూ, ఇక్కడి పూసల ఉత్పత్తికేంద్రం అధికారులు శ్రీయుతులు అగర్వాల్, పి కె వి నంబియారుగారలు స్వాగతం చెప్పారు ఆ పరిశ్రమను కేంద్రమంత్రి మెచ్చుకున్నారు

బెంగుళూరులో కృతి సమర్పణ ఉత్సవం

బెంగుళూరు, అక్టోబరు 28 తెలుగు సాహితీ సమితి అధ్యక్షుడు విన్న కృతి సమర్పణోత్సవం జరిగింది శ్రీ వి విశ్వనాథశాస్త్రి అధ్యక్షత వహించారు శ్రీ వి టి కుమార్ సభికులకు స్వాగతమిచ్చారు శ్రీ వై నాగేశ్వర్మ తమ "చిత్రకూటము" అను పద్యకావ్యాన్ని శ్రీ రామచంద్రునికి అంకితమిచ్చారు శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ విశ్వనాథసత్యనారాయణ, శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారల అభిప్రాయాలు చదివారు "చిత్రకూట" కావ్యంలోని కొన్ని ఘటాలు వివరించారు నాటి సాహిత్య కార్యక్రమంలో శ్రీ వి వి కృష్ణయ్య "అనుకున్నా" అనే హాస్య రచననూ, శ్రీ వి టి కుమార్ "మాపాపెల్లి" అనే హాస్య ఏకాంక నాటికను చదివారు

అధ్యక్షులు మాట్లాడుతూ ఉదాత్తమైన ఇతివృత్తాన్ని రసవంతంగానూ, ఉజ్వలంగానూ కావ్యరూపంలో తీర్చి దిద్దిన శ్రీ కర్మ ప్రతిభావ్యుత్పత్తులుగల విద్వత్కవులని, ఈ యువకవిసంస్కృతాంధ్ర భాషల్లో సమాన పాండిత్యం కలిగినవారని ప్రశంసించారు ఇటువంటి సాహిత్య కార్యక్రమాలు జరగటం పూర్వసంప్రదాయాన్ని పాటిస్తున్న తెలుగు సాహితీ సమితి కార్యవర్గంవారిని అభినందించారు

శ్రీ వై నాగేశ్వర్మగారు ఈ కార్యక్రమ నిర్వహణంలో సమితికి తోడ్పడిన అధ్యక్షులకు, మిగతా సభ్యులందరికీ ధన్యవాదాలర్పించారు

శ్రీ శ్రీ షెరీఫ్ సాహెబ్

భీమవరం, అక్టోబరు 27 పురప్రముఖులు, జనాబ్ మహమ్మద్ హైదరాలీ పెద్ద కుమారుడు జనాబ్ షెరీఫ్ సాహెబ్ మొన్న స్వర్గస్థులైనారు వీరి వయస్సు 40 సంవత్సరాలు. స్వ వి

విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో అనావృష్టివల్ల ప్రజల దుస్థితి

కొత్తపన్నులు వేయకుండా శిస్తులు తగ్గించాలని లచ్చన్న, చెన్నారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టోబరు 28 — వర్షాలు లేకపోవుటవల్ల విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో ఆర్థికంగా సంక్షోభం ఏర్పడుతున్నదని, అక్టోబరు 18 నుంచి 22 వరకూ ఆజిల్లాలలో తిరిగి స్వయంగా ప్రజల దుస్థితి చూచామని, కూటమంత్రులు దాసి ఎం చెన్నారెడ్డి, గొట్టి లచ్చన్న ఇవాళ సంయుక్తంగా ప్రకటించారు

ఈ దుస్థితి నివారించడానికి ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

వీరి ప్రకటనలో ఇలా ఉంది:

"ఈ రెండు జిల్లాలలోనుండున్న కొద్ది జలధారాలను కూడా పద్ధతిగా ఉపయోగపడేట్లు చేయడం లేదు ఫలితం అనేకచోట్ల బాట్లు పడడమే కనపడుతోయింది. బాట్లు పడినచోట్ల కూడా అనావృష్టివల్ల పంటలు పాడైనాయి"

"ఒక్క పరిపంటేగాక, వాణిజ్య పంటలైన వేరుశనగ, జీడి, పొగ, కొబ్బరి చెరుకు మొదలైనవి, రాగి, జొన్న కూడా బాగా దెబ్బతిన్నాయి ఈ దుస్థితి మూలంగా, కరువు సంభవించేట్లున్నందువల్ల, రాలామంది ప్రజలు, ముఖ్యంగా కోస్తా ప్రాంతంలోని పొట్ట గడుపుకోడం కోసం ఇతర ప్రాంతాలకు వలస ప్రారంభించారు"

"ఈ రెండు జిల్లాలలోనూ రైతులపై అదనంగా నీటితీర్వ, భూమిశిస్తు ప్రభుత్వం విధించకుండా, ఇప్పుడు కట్టుబోయే వలసిన శిస్తునుకూడా పంట పనున్నిబట్టి తగ్గించాలి జడీ లేకుండా ఋణాలుఇస్తూ ఇదివరకటి ఋణాల వసూలును కనీసం రెండేళ్లపాటైనా వాయిదా వేయాలి"

"ఇదిగాక కోస్తా ప్రాంతపు గ్రామాలలో వాణిజ్యాంధ్రుల కోసాలు పెట్టాలి, రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించాలి"

ఇకముందు ఇటువంటి దుస్థితి సంభవించకుండా సంకేధార ప్రాజెక్టులో పాటే చిన్న నీటివర్ల మధ్యరకం నీటి వర్ల పథకాలనేకం అమలుజరపాలని కూడా వీరు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విజ్ఞానం వినోదం ప్రసాదించేదే కళ

వెంపరాల సూర్యనారాయణశాస్త్రి ప్రసంగం

నరసాపురం, అక్టోబరు 27: మనస్సును ఆకర్షించి వినోదం, విజ్ఞానం, రెంటినీ ప్రసాదించగలిగేదే "కళ" అని శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి నిన్న కళాశాలలో లలితకళాసమితి ఉత్సవాల ప్రారంభసభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు

కళాశాలవిద్యార్థి సంఘ యాజమాన్యమున ఇవి ప్రారంభమయినవి

సభలు జయప్రదంగా జరగాలని ఆశీర్వదిస్తూ శ్రీయుతులు వేలూరి శివరామశాస్త్రి, పర్వతపల్లి రాధాకృష్ణ, నీలంసంజీవరెడ్డి, పట్టాభిరామయ్య, పి వి రాజమన్నారు, దుర్గిశెట్టి అప్పారావులు, కె ఎమ్ మున్షీ, పి పాలబూర్తి ఎస్ గోవిందరాజులు, చెద్దాడి రామస్వామి, ఎమ్. కాలమురళీకృష్ణ, వి నాగయ్య, వ్యారం వెంకటస్వామి నాయుడు పంపిన సందేశాలను శ్రీ పి. వి కృష్ణరావు చదివారు శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, ఇలా ఉపన్యసించారు.

"మానవుని బుద్ధిని ఆకర్షించి విజ్ఞానవికాసాన్ని కలిగించేదే కళ నాట్యము, కవిత్వము, సంగీతము, చిత్రలేఖనము, మొదలగు లలితకళలు మనుష్యుకు సంతోషాన్ని కలుగజేస్తాయి మన ప్రాచీనులు కళను ఉపాసించటంలో గల అర్థం మోక్షం పొందకపరచేదే ఇప్పటివారు శాస్త్రీయ సుఖంకోసం కళలను అభివృద్ధిస్తున్నారు కళలో పరిపూర్ణత పొందటానికి మానవజీవితంచాలదు కవితాకళ పటుపడడానికి అపారమైన కృషి ఉండాలి కవిత్వంలోని వ్యంగ్యం ప్రకటించగల పద్యములుంటేగాని కవిత్వానికి సఫలమవదు. కవియందు రసస్ఫూర్తి లేదు తన్మయత్వంలేదు సహృదయుల దగ్గరకే రసస్ఫూర్తి పుంటుంది. దేవతలు నాట్యకళను యజ్ఞంగా భావించి ఉపాసించారు నాట్యకళ చాలా పవిత్రమైనది అందరి చిత్తవృత్తులను సమీకరించి రంజింపచేయగలిగినది నాట్యకళ"

శ్రీ శేషా రావు మహమహశాస్త్రి పుత్రిక శ్రీమతి ప్రియంవద గానకచేరి జరిగింది తరువాత ఉదయం జరిగిన సభకు శ్రీ కంగూరి సుబ్బారావు అధ్యక్షత వహించారు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు "మూర్తిమంతకళ పీఠాపహరణము" కావ్యగానం చేశారు శ్రీ వి వి ఎల్ ప్రసాదరావు సందేశమిచ్చారు.

హైదరాబాదులో అక్రమణలు

హైదరాబాదు, అక్టోబరు 28 అనుమతి లేకుండా నగరంలో చాలామంది భవనాలు నిర్మిస్తున్నందుకూ, అక్రమణలు విపరీతంగా జరుగుతున్నందుకూ, హైదరాబాదు పురపాలకులు అందోళన ప్రకటించారు. ఇటువంటి పనులు చేసినవారిని గట్టిగా శిక్షించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఇటువంటి పనులను తగ్గించడానికి పి లింగా తమ తమ ప్రాంతాలలో అక్రమాలూ, అనుమతి లేని నిర్మాణాలు జరగకుండా చూచే పని అదనంగా పారిశుద్ధ్యాధికారి ఇన్స్పెక్టర్లకూ, బంట్రోతులకూ ఒప్పచెప్పాలని నగరపాలక సంఘం ఇవాళ నిర్ణయించింది

సి. ఆర్. ఆర్. కళాశాల విద్యార్థిని సైనికదళం

ఏలూరు, అక్టోబరు 26 సి ఆర్. ఆర్ కళాశాలలో సూర్యవంశానికి ఏర్పాటుచేసినవి విద్యార్థినీ సైనికదళానికి కెడెట్ కర్నల్ శ్రీ పి వి ఎల్. ఎస్ చౌదరి నిన్న ప్రారంభోత్సవం జరిపారు

సభకు కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ డి ఎస్ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికి 18 విద్యార్థినీ సైనిక దళాలు ఏర్పాటయ్యాయి కళాశాల సీనియర్ విద్యార్థిని సైనికదళం, పాయింట్ షెరిడాన్ కళాశాల జూనియర్ విద్యార్థినీ సైనిక దళాలు ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని విద్యాపాలు ప్రదర్శించాయి విద్యాపాలకు సెకండ్ లెఫ్టినెంట్ శ్రీ జి వి. సుబ్బారావు, సెకండ్ లెఫ్టినెంట్ శ్రీమతి టి వి కాయాత కాయకత్వం వహించారు.

హిందీ అధికారభాష కాదు

దక్షిణాత్య ప్రముఖుల విజ్ఞప్తి

మద్రాసు, అక్టోబరు 28 హిందీని భారతదేశం అధికారభాషగా చేయడం తగదనీ, హిందీని నిర్బంధపరిచేట్టయితే అది జాతి వ్యతిరేక చారిత్రిక పరిణామాలకు దారితీసే ప్రమాదం ఉన్నదనీ దక్షిణదేశమందలి పలువురు ప్రముఖులు సంతకంచేసి భారత ప్రధానికి ఒక విజ్ఞప్తిని అందజేసినట్లున్నారు

హిందీ అధికారభాష కావడం విషయంలో దక్షిణదేశమున అన్నివర్గాలలో ప్రతిఘటన ఉన్నదని, అయితే రాజకీయవాదులుమాత్రమే గట్టిగా తమ భావాలను బాహాటంగా తెలుపుతున్నారని ఇతిరులు ప్రతిఘటన అంతా ప్రచ్ఛన్నంగా బయటకు కన్పించకున్నదని విజ్ఞప్తిలో తెలియజేశారు కాంగ్రెసువారికి సహా మనస్సులో హిందీయడలపక్షపాతం ఉన్నప్పటికీ క్రమశిక్షణ కట్టుబాటుకు భయపడి తమ భావాలను వారు విప్పడంగా బయట చెప్పకున్నారు.

"భారతదేశంలో వివిధ ప్రాంతీయ భాషలున్నప్పటికీ భారతీయ వ్యక్తికు దేశమాత్రం భంగం వాటిల్లదేమో అని భావించే భారతీయ సంస్కృతికి దోహదంగా ఉంటూవచ్చాయి అట్టి తరతరాల జాతీయవ్యక్తి నిమిత్తం హిందీని జాతీయభాషగా కూర్చటానికి యేంతవరకు వచ్చింది పరిపాలనా సౌకర్యం కొరకు భారతదేశానికల్లా హిందీనిర్వచనీయభాషగా చేయడంవల్ల హిందీ తెలియనిప్రాంతాల ప్రజలను నిర్బంధపెట్టి బాధపెట్టడమేఅవుతుంది హిందీ మాతృభాషకానివారు అభిమాన నేర్చుకునే పారంగతులుకావడం అంతేగా కులభిం కాదు అప్పుడు హిందీప్రాంతాల ప్రజలకంటే హిందీ తెలియని ప్రాంతాలప్రజలకు ఉద్యోగహోదాల విషయంలో అన్యాయం కలుగుననేభయం ఉండడం సహజం. ఉన్నత సాంకేతిక శాస్త్ర విద్యలు నేర్చుకొనుటకు ఆంగ్లభాష చాలాముఖ్యమైనదనీ ఉన్నందునా అది ప్రధాన అంతర్జాతీయ భాషగా ఉన్నందువలనను దానికిమాత్రమే కేవలభాషను తలపెట్టడం అంతి మంచిది కాదు. హిందీభాషావాదుల సంఖ్యాప్రాబల్యమును ఆధారంచేసుకొని ఆ భాషను అల్పసంఖ్యాకులపై రుద్దటానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం దక్షిణదేశమంతా యీ అధికార విధానాన్ని ప్రతిఘటిస్తోంది భారత ప్రధాని దక్షిణ ప్రాంతం వారి భావాలను అర్థంచేసుకొని యీ అధికారభాష వ్యవహారాన్ని పునరాలోచించాలని కోరుతున్నాము"

ఈ విజ్ఞప్తిని యీ దిగువవారు సంతకాలు చేశారు. శ్రీయుతులు సి పి రామస్వామి అయ్యర్, కె శ్రీనివాసన్, టి యం కృష్ణస్వామి అయ్యర్ పి రాజగోపాలాచారి, యస్ జి మనవాలరామానుజం, యస్ అనంతరామకృష్ణన్, ఆర్. వి కృష్ణయ్యర్, పి ఆర్ శ్రీనివాసన్, ఎ ఎన్ శివరామన్, యస్ వి ఆదిత్యన్, యస్ యస్ జానన్, టి పదాళివం, భూపా సుబ్బారావు, వి ఎల్. ఎరిరాజ్, వి పి గోపాలరత్నం, యం యస్ ఎ మజీద్ యం సుబ్బరాయఅయ్యర్, ఆర్ కృష్ణమూర్తి, యం కె మణ్ణుగం డాక్టర్ పి. చేతుపిళ్ళై, యం యం థిట్, శ్రీమతి దుర్గాబాయి అరంబేల్, శ్రీమతి యం యస్ సుబ్బులక్ష్మి టి కె మణ్ణుగం, టి కె థిగరాజ, ఎ జి. వెంకటాచారి, యస్ ఆర్ వెంకట్రామన్, కె కోదండపాణి పిళ్ళై, ఏ సుబ్బయ్య, యస్ నారాయణస్వామి, పి కె అనంతరాజ్, శ్రీమతి యల్ ఎ. పరిపడియన్, హెచ్ పి కొత్తారి, వి యస్ యల్ జాదన్, యస్. చెల్లపాలు

మదరాసు వార్తలు

మదరాసు, అక్టోబరు 29 శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ శనివారం వాడు కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి సహాయంతో పాత్కూటలవన్ పెన్నపురి అన్నదాన సమాజం నిర్మించిన నూతన హాలిళ్ళకు ప్రారంభోత్సవం జరిపారు ద్వితీయ ప్రణాళికా కాలంలో 880 జిల్లా ఆశ్రమాలను, 80 రాష్ట్ర ఆశ్రమాలను ఖయిదులనుండి విడుదల యినవారి కోసం నిర్మించ దలచినట్లు శ్రీమతి దుర్గాబాయి తెలియజేశారు, సమాజం అధ్యక్షుడు శ్రీ పి వెంకటరమణారావునాయుడు సమాజం కార్యకలాపాలను వివరిస్తూ భవన నిర్మాణానికి రు 50 వేలు ఇచ్చినందుకు కృతజ్ఞత తెలిపారు,

* * *

మదరాసు కాసవథ కాంగ్రెసు పక్షం సోమవారం ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ అధ్యక్షతను సమావేశమై స్థానిక స్వపరిపాలన సంస్కరణల శ్వేతపత్రాన్ని చర్చించారు పంచాయతీ అధ్యక్షుని పంచాయతీ సభ్యులు ఎన్నుకోవాలనే ప్రతిపాదనను, పట్టణ వ్యాపారస్థుల బిల్లును సభ్యులు బలపరుస్తూ మాట్లాడారు

* * *

మదరాసు, అక్టోబరు 29 శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ శనివారం వాడు కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి సహాయంతో పాత్కూటలవన్ పెన్నపురి అన్నదాన సమాజం నిర్మించిన నూతన హాలిళ్ళకు ప్రారంభోత్సవం జరిపారు ద్వితీయ ప్రణాళికా కాలంలో 880 జిల్లా ఆశ్రమాలను, 80 రాష్ట్ర ఆశ్రమాలను ఖయిదులనుండి విడుదల యినవారి కోసం నిర్మించ దలచినట్లు శ్రీమతి దుర్గాబాయి తెలియజేశారు, సమాజం అధ్యక్షుడు శ్రీ పి వెంకటరమణారావునాయుడు సమాజం కార్యకలాపాలను వివరిస్తూ భవన నిర్మాణానికి రు 50 వేలు ఇచ్చినందుకు కృతజ్ఞత తెలిపారు,

* * *

మదరాసు కాసవథ కాంగ్రెసు పక్షం సోమవారం ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ అధ్యక్షతను సమావేశమై స్థానిక స్వపరిపాలన సంస్కరణల శ్వేతపత్రాన్ని చర్చించారు పంచాయతీ అధ్యక్షుని పంచాయతీ సభ్యులు ఎన్నుకోవాలనే ప్రతిపాదనను, పట్టణ వ్యాపారస్థుల బిల్లును సభ్యులు బలపరుస్తూ మాట్లాడారు

* * *

దక్షిణ భారతవైశ్య సంఘం యాజమాన్యాన ఆదివారంనాడు అన్నామృతైశ్వర్యం దక్షిణ 'మెల్లా' నాటకం ప్రదర్శించారు ఈ సందర్భంలోనే శ్రీ పి ఆదినేమ ఆయ్యతేను శ్రీ పత్రిపాల వెంకట్రాం దా. భా వైశ్యసంఘం ఉపాధ్యక్షుడు డాక్టరు పి వై అంజనేయులు చెట్టి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో పంటనష్టం

సహాయపడవలసిందిగా విజ్ఞప్తి

ఏలూరు, అక్టోబరు 26 దీపావళి పండుగ రోజులలో మూడురోజుల వరకు తెరిపిలేకుండా కురిసిన వానలకు తూ జిల్లాలో మూగాణి పంటలు ముఖ్యంగా పరిచాలా దెబ్బతిన్నది ఈ పరిస్థితిని పంటనే పరిశీలించి రైతులకు తిస్తు మినహాయింపు పొడగింపు, పన

ప్రకటన

లేపు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక సంచికగా దినపత్రిక వెలువడుతుంది వెల 18 నయాపైసలు

—మేనేజరు

గంటల పంచాంగం

తేదీలు పం॥ కార్తిక శు॥ పంచమి 1957 అం॥ అక్టోబరు 31 గురువారం శు॥ పంచమి పూర్తి గ్రీ॥ 11-52 వర్జ్యం 16-30 ● 18-7 వ శు॥ పంచమి సంవత్సరం 1 శుక్రవారం శు॥ పంచమి 7-31 ధని 14-41 వర్జ్యం 23-47 ● 24-55 వ

ఆంధ్రపత్రిక

ఒక రోజుకి రెండుసార్లు
కరకర తుద్రియము వర్ష మెకరంబుగ కగిన జా
కొరుంబకి పని పేటుపనికి
కరాయుధము కరమర్మ, వరకుమం కెడ్డి
(మహాకవి కాళిదాసు)

తేదీలు పం॥ కార్తిక శు॥ పంచమి

గురువారం

ఏదేశీ ద్రవ్య పరిస్థితి

విదేశీ ద్రవ్య సంపాదనార్థం ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి, అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీలలో జరిపిన సంప్రతింపులు విఫలమూ కాలేదు, సఫలమూ కాలేదు. అమెరికాలోనూ, పశ్చిమ జర్మనీలోనూ భారతదేశ అవసరాలను గురించి అర్థశాస్త్ర ప్రవీణులు, పారిశ్రామిక వేత్తలు పరిశీలనలు సాగిస్తున్నారు జపాన్‌లోకూడా ఇదే విధమైన పరిశీలనలు జరుగుతూ వున్నవి భారతదేశం నుంచి ముడి ఇనుము కొనడానికి, నూలు మిల్లులకు కావలసిన యంత్ర సామగ్రిని ఇవ్వడానికి జపాన్ ఒక సమాధానానికి వచ్చింది. అమెరికా, పశ్చిమ జర్మనీలలో శ్రీ కృష్ణమాచారి కృషి ఫలించ గలదని, అమెరికాలో వివిధపారిశ్రామిక సంస్థలతో సంప్రతింపులు జరిపిన భారత పారిశ్రామిక రాయబార వర్గ సభ్యులు ఆశిస్తున్నారు. ద్వితీయ ప్రణాళిక కార్యక్రమాలను పూర్తిగా అమలు చేయడానికి కావలసిన విదేశీ ద్రవ్యం లభించినా, లభింపకపోయినా ఆ కార్యక్రమాలను అవసరాన్ని బట్టి పూర్తిగా అమలు జరుపవలసి వుంటుంది ఆదృష్ట్యా ప్రణాళికను కొంత సంస్కరింపవలసి వస్తుందికూడా.

1958—59 వ సంవత్సరంలో విదేశీ ద్రవ్యావసరంగల కార్యక్రమాలను తగ్గించి, ఉత్పత్తిని పెంచడానికి తోడ్పడే పథకాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రణాళికా సంఘం వివిధ రాష్ట్రాలకు అప్పుడే సూచించింది' వర్తమాన సంవత్సరంలో ఎంత విదేశీ ద్రవ్యం లభిస్తున్నదో, వచ్చేసంవత్సరంకూడా అంతే లభిస్తుందని కార్యక్రమాలను సంస్కరించాలని సూచించింది. ఆంధ్రరాష్ట్రానికి సంబంధించినంతవరకు ద్వితీయ ప్రణాళికలోకూడా నీటి పారుదల, విద్యుచ్ఛక్తి పథకాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది ఉత్పత్తిని అధికం చేయాలనే రాష్ట్రప్రభుత్వం రెండవ ప్రణాళికలోనూ నీటిపారుదల ప్రాజెక్టులకే ప్రముఖస్థానం ఇచ్చింది ద్వితీయ ప్రణాళిక పథకాలను సవరించడంలోనూ, సంస్కరించడంలోనూ కేంద్రప్రభుత్వము ప్రణాళికా సంఘమూ వివిధ రాష్ట్రాల వర్తమాన స్థితిని, ఆ రాష్ట్రాలసత్వరాభివృద్ధి అవశ్యకతను గమనింపవలసి వుంటుంది.

ఆంధ్రప్రదేశ్ - ఆర్థిక స్థితి అంత తృప్తికరంగా లేదు రాష్ట్రాభివృద్ధికి తలపెట్టిన వివిధ కార్యక్రమాల అమలు కేంద్ర ప్రభుత్వ సహాయం మీదనే పూర్తిగా ఆధారపడి వుంటుంది. ద్వితీయ ప్రణాళిక ఇప్పటి అంచనాల ప్రకారం అమలు జరిగితే తప్ప ఇతర రాష్ట్రాలతో సరిసమానంగా ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి చెందలేదు. తృతీయ ప్రణాళికనాటికైనా రాష్ట్రం స్వశక్తిపై ఆధారపడి వివిధ కార్యక్రమాలను అమలు చేయలేదు. రాష్ట్రాభివృద్ధి, వివిధ కార్యక్రమాల అమలు బాధ్యతను పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే వహింపవలసి వుంటుంది ఆంధ్ర ప్రభుత్వం తల పెట్టిన ప్రధాన కార్యక్రమాలన్నీ దేశం అంతటికీ ప్రయోజనపడేవన్న విషయాన్ని ప్రణాళికా సంఘం గమనింపవలసివుంటుంది

నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి అయితే దేశ ఆహార సమస్య పరిష్కారం కావడమే గాక ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికికూడా తగినంత ఆహారధాన్యం ఆంధ్రలో ఉత్పత్తి అవుతుంది. కనుక ఆంధ్రరాష్ట్ర ప్రణాళిక పథకాలను తీవ్రంగా సంస్కరించడం వాంఛనీయంగాదు. త్వరలోనే అమెరికా, పశ్చిమ జర్మనీ, జపానులకు ఆ యా దేశాలు చేయగల ఆర్థిక సహాయం గురించి చర్చించే నిమిత్తం అధికార రాయబారవర్గాలు వెళ్లనున్నవి ఈ రాయబారవర్గాల ప్రయత్నాల ఫలితాలు తెలిసేవరకూ తీవ్రమైన మార్పులను ప్రవేశపెట్టడం సమంజసంగాదు. ఇప్పటికే ఎన్నో పర్యాయములు మార్పులు జరిగినవి. ఎన్నో తగ్గింపులు జరిగినవి మరికొన్ని కోతలను ప్రవేశపెట్టే సందర్భంలో అన్ని విషయాలనూ శ్రద్ధగా పరిశీలింపవలసి వుంటుంది.

ఝుకోవ్‌కు కొత్త కొలువు సంగతి

(1 వ పుట తరువాయి)

గింపుకు ప్రధాన కారణమని బి టి వి కమ్యూనిస్టు వార్తాపత్రిక 'ఇజ్‌వెస్టియా' పార్టీ విదేశీ శ్రీ జార్జ్ రాసిన మూడవ వ్యాసం.

ఆయన ఇంకా ఇలా వ్రాశారు: "పరస్పర కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం జాబితా పెలలక్రితం మార్షల్ కోవ్, కగనోవిచ్, మలాటోవ్ వర్గానికి ఉద్వాసన చెప్పినది అంతకు ముందు నుంచి పద్ధతి బలంలోని కమ్యూనిస్టు పార్టీ పట్ల కొందరు వైయాధికారులు అవలంబిస్తున్న వైఖరి గురించి భిన్నాభిప్రాయాలు వున్నవి వారిలో మార్షల్ ఝుకోవ్ కూడా ఉన్నారు. పద్ధతి బలంలోని రాజకీయ కార్యక్రమం పార్టీ కేంద్ర సంఘంలో సంబంధం పెట్టకొనకుండా నిర్ణయించడం జరిగింది"

"పార్టీ అధ్యక్షుడుండలిలో మార్షల్ ఝుకోవ్‌కు సభ్యత్వం ఇచ్చిన తరువాత ఈ పరిస్థితి మార్పు కొందుతుందని ఆశించారు. కాని వ్యవస్థలోని పార్టీ కూటములకు ఇంకా ఎక్కువ ఇబ్బందులు కలిగినవని, ఝుకోవ్ అన్ని విధాలా తన ప్రాబల్యం పెంపొందించు కొనడానికి కృషి చేయడం ప్రారంభించారని చెబుతున్నారు.

"ఈ విషయంలో పొలిటిబ్యూరో పద్ధతిబల రాజకీయ విభాగాధిపతి పార్టీ కేంద్ర సంఘానికి, అధ్యక్షుడుండలికి విజ్ఞప్తి చేశారు మార్షల్ ఝుకోవ్ పెనుకటి వైఖరి దృష్ట్యా నిర్ణయం జరపవలసి వచ్చినది

"శ్రీ ఝుకోవ్ యుగోస్లావియా, అల్బేనియా దేశాలతో పర్యటించినప్పుడు దేశంలో అంతటా వున్న పాయింట్ బలాబలాలని పార్టీ కూటములు సమీక్షలు జరిపినవి. ఝుకోవ్ నుతోలగించడానికి అధ్యక్షుడుండలి జరిపిన నిర్ణయాన్ని ఆ కూటములు అన్నిటికీ తెలియపరచడమైనది.

"క్రిందటి వారం మాస్కో ప్రాంతీయ వ్యవస్థలోని పార్టీ కూటములు సమావేశమైనవి పోలిటిబ్యూరో పద్ధతి బలంలోని ఉన్నత అధికారులు అందరు ఆ సమావేశానికి హాజరైనారు అధ్యక్షుడుండలి నిర్ణయానికగల కారణాలు వివరిస్తూ పార్టీ కార్యదర్శి శ్రీ కృష్చేవ్ ప్రసంగించారు.

"కడపటివార్త కేంద్ర సంఘ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఝుకోవ్ అవలంబించే వైఖరిపై ఆయన భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది."

శాసనసభ ప్రశ్నోత్తరాలు:

నెల్లూరు జిల్లాలో చిన్న నీటివనరులపట్ల శ్రద్ధ

ప్రణాళికా సంఘాల్లో ఉపాధ్యాయులు ఉండరు

హైదరాబాదు, అక్టోబరు 29: ఉదయగిరి తాలూకాలో పెద్ద చెరువులు పోడిపానుసుంచి వరకాల్వలను నిర్మించే పథకం అంచనాలు సిద్ధమైనాయని, సాధ్యమైనంత త్వరలో పని ప్రారంభమవుతుందని నీటివనరుల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ కె వి నరసింగరావు ఇవాళ శాసనసభలో చేసిన మూలా సాహెబ్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు.

అప్పారావుచెరువు వద్ద కొత్తగా ఒక చెరువును నిర్మించే ఆలోచన ఉందని, ఉదయగిరి తాలూకా కుంగనాసుకు అంచనాలు తయారుచేసి ప్లానింగ్ కమీషనుకు పంపడమైందని చెప్పారు

శ్రీ కాశిరెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, "కందుకూరు తాలూకాలోని చిట్రగుంట నరకాల్వ పథకం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చడమైంది దీనికి ప్రత్యేకపు పరిశీలన ఖర్చు లన్నీ చేర్చి 1556 వేలు అవుతుందని అంచనా ఈ అంచనాలను ప్లానింగ్ కమీషనుకు, కేంద్ర జలవిద్యుత్ సంఘానికి పంపడమైంది వారి ఆమోదం రాగానే పని ప్రారంభ మవుతుంది" అని తెలియజేశారు

జిల్లా ప్రణాళిక సంఘాలు

జిల్లా ప్రణాళిక సంఘాలలో ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం ఇవ్వాలని ప్రభుత్వం అనుకోడం లేదని, ప్రణాళికా శాఖా మంత్రి శ్రీ వి. రాజా, శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యా బోధన

ఉన్నత పాఠశాలల్లో వృత్తి విద్యా బోధన విషయం పరిశీలించేందుకని మన రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంఘం, వారానికి మూడు పీరియడ్లు చొప్పున వృత్తివిద్యను అదనపాఠంగా నేర్పించాలని సిఫారసు చేసినట్లు, విద్యామంత్రి శ్రీ ఎస్ వి పి పట్టాభిరామారావు తెలియజేశారు ఈ సంఘం సిఫార్సు చేసిన వృత్తి విద్యలు కుట్రింగం, దర్జీపని, కమ్మరం, తోటపని వగైరా

ఈ సిఫార్సులను అమలు జరపడానికి అదనంగా చాలా డబ్బు కావలసి వుంటుంది గాబట్టి, పదో విద్యాసంవత్సరం నుండీ ప్రభుత్వం అమలుజరిపేది, లేనిది చెప్పలేమని మంత్రి అన్నారు

ఈ సంఘం నివేదిక ఆంధ్ర ప్రాంతం పాఠశాలలకు సంబంధించినదే తెలంగాణా పాఠశాలలలో ఈవిషయం పరిశీలించేందుకు ఇంకోసంఘాన్ని నియమించే ఆలోచన ప్రస్తుతానికి లేదు

తేనెటీగల పెంపకం కేంద్రాలు

ద్వితీయపంచవర్షప్రణాళిక కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో తేనెటీగల పెంపకం కేంద్రాలను తొమ్మిదింటిని నెలకొల్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఇప్పటికే రాష్ట్రంలో ఇటువంటి కేంద్రాలు కొన్ని ఉన్నాయని తేనెటీగల పెంపకాన్ని పటిష్ట పరిశీలన కు పొందించాలని ప్రభుత్వ ఉద్దేశ్యమని, ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ఇవాళ శాసనసభలో చెప్పారు

ఫుడుపాటుగుళాళు పైకెక్కకు సూచించిన తొమ్మిది కేంద్రాలలో ఒకటి విశాఖపట్నం పాడిపరిశ్రమ క్షేత్రంలోనూ, మరొకటి మహబూబ్‌నగర్‌లోనూ యేర్పాటు చేయడానికి 1956 57 లో ప్రభుత్వం మంజూరు చేసిందనీ, దీనికి రు. 1400 ఖర్చవుతుందనీ, మిగతా 7 కేంద్రాలు ఎక్కడ పెట్టాలో ఇంకా స్థల నిర్ణయం కాలేదని ముఖ్యమంత్రి చెప్పారు.

మల్లాపురం గ్రామస్థుని శవపరీక్ష

భోజగిరి తాలూకా మల్లాపురం గ్రామస్థుడు కిష్టాపతి మరణించడానికి విపరీతంగా త్రాగడమే కారణమని, వైద్యపరీక్షలో తేలిందని, రాష్ట్రీయ వ్యవహారాల మంత్రి కె వి రంగారెడ్డి ఇవాళ శాసనసభలో శ్రీమతి కమలాదేవి ప్రశ్నకు సమాధానమిచ్చారు.

పంచాయతీ జరిపించినవారి పేర్లు చెప్పడం క్షేమంకాదని కూడా ఆయన అన్నారు కేసాన్ని సమాధిచేసిన 28 రోజుల తరువాత బయటికితీసి పరీక్ష చేయించడమైందని తెలియజేశారు.

ఒక మంత్రి బదులు ఇంకొకరు చెప్పకూడదా!

హైదరాబాదు, అక్టోబరు 29 కార్మిక గృహ నిర్మాణానికి సంబంధించిన ప్రశ్నకు, సహకార మంత్రి శేషప్పకు కార్మిక మంత్రి జవాబు చెప్పకూడదా అని ప్రతిపక్ష సభ్యులు అడిగినదానికి ఇవాళ శాసనసభలో కొద్దిగా వాగ్వాదం జరిగింది

సహకార మంత్రి శేషప్పకు యీ ప్రశ్నకు జవాబు చెప్పడం బాయిదా వేయగానే ప్రతి పక్ష సభ్యులు కొందరు, ఇది కార్మికులకు సంబంధించినదే గాబట్టి, కార్మిక మంత్రి సభలో ఉన్నారు. ఆయన జవాబు చెప్పకూడదా? అని అడిగారు.

అంతట ముఖ్య మంత్రి, ఏ మంత్రికి ఏ పని అప్పగించాలో "నేను ప్రతి పక్ష సభ్యుల సలహా తీసుకోవాలను కోవడం లేదు" అన్నారు.

గృహ నిర్మాణం సహకార మంత్రికి సంబంధించిన విషయం గాబట్టి ఆయన సమాధానం చెబుతారు అని విద్యా మంత్రి అన్నారు.

ప్రతి పక్ష నాయకుడు శ్రీ కుందా రయ్య ముఖ్య మంత్రి చెప్పిన మాటలకు అర్థ్యంతరం తెలుపుతూ, ఏ వ్యవహారం ఏ మంత్రి చూస్తున్నారో తెలుసుకోవడానికి సభ్యులకుంది అన్నారు

ఏ మంత్రి ఏ శాఖ చూసేదీ ఇది సరళ ప్రకటించాం అని ముఖ్య మంత్రి జవాబు చెప్పారు.

శాసనసభ సమావేశకాలం

హైదరాబాదు, అక్టోబరు 29 రాష్ట్ర శాసనసభ ప్రస్తుత సమావేశం యీడు కాలంలో కొనసాగుతుందని సభ్యులకు తెలియజేస్తూ, సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఇవాళ చెప్పారు

ద్వితీయప్రణాళిక గురించి శాసన సభ్యులు కనీసం ఒక నెలపాటైనా ప్రజలకు వివరించగలగేటట్లు శీఘ్రగతిని ప్రణాళికను ఎలా జయప్రదంగా నిర్వహిస్తారు అని శ్రీ భక్తం శ్రీధరాయుడూ ప్రశ్న అడిగారు.

శాసనసభ సర్వసంమతమైన బిల్లుల జాబితా కూడ సభాపతి చదువుతూ, ఇదివ్వరగా తేలిపోవడమున్నది సభ్యులసహకారంపై ఆధారపడిఉంటుంది అన్నారు.

తిరుపతి లభించే వరకు ఉద్యమం!

తిరుత్తని తమిళుల విజయోత్సవాలు

తిరుత్తని, అక్టోబరు 28: తమిళనాడు ఉత్తరసరిహద్దు రక్షణ సంఘం అధ్యక్షుడు "తమిళుల విజయం" అంటూ ఒక ఉత్సవం మొన్న జరిగింది శ్రీ టి కిరణయ్యర్ అధ్యక్షత వహించారు

శ్రీ శివజ్ఞాన గ్రామణి మాట్లాడుతూ పుట్టూరు తాలూకాలోకాటు పదిశాంగడం తిరుపతిఎలో తమిళనాడులో కలిపేందుకు ఉద్యమం జరిగిస్తామనీ, అప్పుడే తమ ఆశయం నెరవేరినట్లవుతుందనీ అన్నారు 94 వేలజనాభ్యతో, 220 చ. మైళ్ల విస్తీర్ణంగల భూభాగాన్ని అదివులతో కూడిన నిస్సారమైన భూమిని ఆంధ్రకు ఇవ్వగా, 240 వేలజనసంఖ్య, 402 చ మైళ్ల విస్తీర్ణంగల, సారవంతమైన భూభాగాలు ఆంధ్రనుంచి లభించాయనీ, కూర్చుని పల్లడించుకున్నారు ఇది అమూల్యమైనవిజయమని చెప్పారు

ఆ తరువాత సభానధ్యక్షుడు జి కిరణ్, శ్రీ కె విజయకుమార్ అధ్యక్షత వహించారు. శ్రీ యం కుప్పుస్వామయ్యర్, వి కె శివశాంతాచారి, అండి మునుస్వామి, యస్. సుబ్రహ్మణ్యం, ఇయస్ త్యాగరాజముదలి, టి యం తిరుమలయ్యర్ ప్రసంగిస్తూ ఆంధ్రులను తీవ్రంగా విమర్శించారు అధ్యక్షులు సభా కార్యక్రమాలు ప్రారంభించారు. తిరుత్తని ఆంధ్రులకర్మాలు, హైదరాబాదు, ఢిల్లీయాత్రలు విరుపయోగానికి మాత్రమేనని హెచ్చరించారు అన్నారు తాలూకాలోని ఆంధ్ర ప్రముఖులను గురించి అసభ్యకర ప్రసంగాలు చేశారు (స్వ వి)

నాయకర్ 'సంహార కార్యక్రమం'

దాతార్ హెచ్చరిక

కెంగుటూరు, అక్టోబరు 30: బ్రాహ్మణ సంహార కార్యక్రమాన్ని ప్రారంభిస్తామంటూ ఇటీవల ద్రవిడ కజగం నాయకులు శ్రీ ఇ వి. రామస్వామి నాయకర్ చేస్తున్న ప్రకటనలు కేంద్ర చేయి వ్యవహారాలసహాయ మంత్రి శ్రీ వి యస్ దాతార్ తీవ్రంగా విమర్శించారు.

శ్రీ దాతార్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో జారీచేసిన 28 పేజీల తరువాత బయటికితీసి పరీక్ష చేయించడమైందని తెలియజేశారు.

ఒక మంత్రి బదులు ఇంకొకరు చెప్పకూడదా!

హైదరాబాదు, అక్టోబరు 29 కార్మిక గృహ నిర్మాణానికి సంబంధించిన ప్రశ్నకు, సహకార మంత్రి శేషప్పకు కార్మిక మంత్రి జవాబు చెప్పకూడదా అని ప్రతిపక్ష సభ్యులు అడిగినదానికి ఇవాళ శాసనసభలో కొద్దిగా వాగ్వాదం జరిగింది

సహకార మంత్రి శేషప్పకు యీ ప్రశ్నకు జవాబు చెప్పడం బాయిదా వేయగానే ప్రతి పక్ష సభ్యులు కొందరు, ఇది కార్మికులకు సంబంధించినదే గాబట్టి, కార్మిక మంత్రి సభలో ఉన్నారు. ఆయన జవాబు చెప్పకూడదా? అని అడిగారు.

అంతట ముఖ్య మంత్రి, ఏ మంత్రికి ఏ పని అప్పగించాలో "నేను ప్రతి పక్ష సభ్యుల సలహా తీసుకోవాలను కోవడం లేదు" అన్నారు.

గృహ నిర్మాణం సహకార మంత్రికి సంబంధించిన విషయం గాబట్టి ఆయన సమాధానం చెబుతారు అని విద్యా మంత్రి అన్నారు.

ప్రతి పక్ష నాయకుడు శ్రీ కుందా రయ్య ముఖ్య మంత్రి చెప్పిన మాటలకు అర్థ్యంతరం తెలుపుతూ, ఏ వ్యవహారం ఏ మంత్రి చూస్తున్నారో తెలుసుకోవడానికి సభ్యులకుంది అన్నారు

ఏ మంత్రి ఏ శాఖ చూసేదీ ఇది సరళ ప్రకటించాం అని ముఖ్య మంత్రి జవాబు చెప్పారు.

శాసనసభ సమావేశకాలం

హైదరాబాదు, అక్టోబరు 29 రాష్ట్ర శాసనసభ ప్రస్తుత సమావేశం యీడు కాలంలో కొనసాగుతుందని, సభ్యులకు తెలియజేస్తూ, సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఇవాళ చెప్పారు

ద్వితీయప్రణాళిక గురించి శాసన సభ్యులు కనీసం ఒక నెలపాటైనా ప్రజలకు వివరించగలగేటట్లు శీఘ్రగతిని ప్రణాళికను ఎలా జయప్రదంగా నిర్వహిస్తారు అని శ్రీ భక్తం శ్రీధరాయుడూ ప్రశ్న అడిగారు.

శాసనసభ సర్వసంమతమైన బిల్లుల జాబితా కూడ సభాపతి చదువుతూ, ఇదివ్వరగా తేలిపోవడమున్నది సభ్యులసహకారంపై ఆధారపడిఉంటుంది అన్నారు.

పచ్చారపల్లి ప్రాథమిక పాఠశాల

రామిరెడ్డి సోదరుల ఔదార్యం

ఆలూరు, అక్టోబరు 26: పచ్చారపల్లి గ్రామంలో శ్రీ పోలకార్యి రామిరెడ్డి, వారి సోదరుల చేసిన ధనసహాయంతో నిర్మితమైన ప్రాథమిక పాఠశాలా భవనానికి తుంగభద్ర ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టరు శ్రీ వై పిచ్చిరెడ్డి లూ నెల 20 ఉదయం ప్రారంభించారు.

శ్రీ కాచ. కామలింగారెడ్డి సభాధ్యక్షత చేశారు ఆలూరు అభివృద్ధి కేంద్రం అధ్యక్షుడు బహిరంగసభ జరిగింది

పాఠశాల భవనానికి స్థలం విరాళం

కామకలులో 19 రోజుల ప్రాథమిక పాఠశాల భవనానికి పిచ్చిరెడ్డి కంప్రాపన చేశారు భవనానికి సమీపంలో ఒక చోట విలువచేసే స్థలాన్ని శ్రీ ఎ నరసింహారెడ్డి, వారి భార్య శ్రీమతి సుభద్రమ్మ, ఉచితంగా ఇచ్చారు

గ్రామంలో విద్యుద్దీపాలకు ప్రారంభం జరిగింది పంచాయతీబోర్డు, పాఠశాల భవనసంఘం, వ్యాయామ శిక్షణాలు సమ్మేళనం చారు. ఆలూరు తాలూకాపంచాయతీ సంఘం, కామకలు శ్రీ శారదా నాట్యమండలి, నృత్యశాలక వినోద ప్రదర్శనలు చేశారు

బాలకళా పరిషత్తు

తెనాలిలో ఏర్పాటుచేసే కృషి

తెనాలి, అక్టోబరు 27: తెనాలిలో బాలకళా పరిషత్తును ఏర్పాటు చేసేందుకు ఈనెల 26 న డాక్టరు దండ్రమాలి పట్టాభిరామయ్య, అధ్యక్షతన జరిగిన సభలో తెనాలి, పరిసరాలలో శాస్త్రీయ సంగీతాన్ని ఎల్పాటు చేశారు అధ్యక్షుడు శ్రీ ఎ గోపాల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు డాక్టరు పి పట్టాభిరామయ్య, ప్రధాన కార్యదర్శి—శ్రీ ఆర్ రామిరెడ్డి, సహాయ కార్యదర్శి—శ్రీ ఎస్ కోటేశ్వరరావు, కోశాధికారి—శ్రీ ఎస్. చలపతిరావు ప్రభృతి శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం పదంబరు 14 న బాలకళా పరిషత్తు ప్రారంభోత్సవం జరిపించాలని నిర్ణయించారు పద్నాలుగు సంవత్సరాల లోపు పిలలలో జాతీయ సాంస్కృతికాది కళలను / పెంపొందించి తీదను గుణంగా శిక్షణా కేంద్రాలనూ, ప్రదర్శనలూ జాతర ముందరాలకు నిర్వహించడం బాలకళాపరిషత్తు లక్ష్యంగా నిర్ణయించారు. పిల్లలకు ఉపయోగపడే పత్రికలనూ పుస్తకాలనూ కరపత్రాలనూ ప్రచురిస్తారు శ్రీ ఆర్ రామిరెడ్డి కందుల పదుర్వగచేశారు.

అధికోత్పత్తికి కృషి చేయాలి

యస్. కె. డే. విజ్ఞప్తి

పనగిరి, అక్టోబరు 26: సమాజవికాస కార్యక్రమాలకాశ్రమ సంఘ శ్రీ యస్ కె. డే నిన్న పరమేశ్వరమంగళం గ్రామంలో పనగిరి సమాజవికాసకేంద్రం అధ్యక్షతన నిర్మించిన మరుగుదొడ్డి కాలువకు ప్రారంభం చేశారు.

శ్రీ యం అనంతశయనం అయ్యంగారు మాట్లాడుతూ అభివృద్ధి పథకాల ప్రస్తావించారు. శ్రీ డే ప్రసంగిస్తూ విద్యుచ్ఛక్తి పరిపూర్తి గ్రామాలలో ఎక్కువ పల్లపులు వస్తున్నవనీ, అయితే ఆహారపంటల అధికోత్పత్తికి నిధులకు అవసరమైనవి పంపితే సాగానుకు కావలసిన యంత్రసామగ్రి దొరుకుతుందని చెప్పారు దేశాభ్యుదయానికి అందరూ సహకరించాలని పంచాయతీ రాజ్యస్థాపనకు కృషి జరుగుతోందనీ అన్నారు.

కుమారి రమణి భరతనాట్యం చేసింది

పెనుముది మురుగు కాల్వ అభివృద్ధి

తెనాలి, అక్టోబరు 27: కృష్ణా పశ్చిమడెల్టా నీటివనరుల సహకారసంఘం యీ నెల 19 న సమావేశమైంది. శ్రీ వి వి. శేషయ్య అధ్యక్షత వహించారు

పెనుముడి మురుగుకు సంబంధించిన పోరంబోకులను కొందరు ఆక్రమించుకున్నందున కాల్వలో నీరు సరిగా ప్రవహించడంలేదనీ, యీ ఆక్రమణల తొలగింపుకు రెవిన్యూ అధికారులను కోరాలనీ నిర్ణయించారు.

మురుగుకాల్వ అభివృద్ధికి కాలఖర్చు రు 60 వేల రేపల్లె పురపాలకులు భరించాలని ఇది పటణానికి చాలా బాధదాయకమని మూచిస్తూ తీర్మానించారు

సి. యం. త్రివేది

న్యూఢిల్లీ, అక్టోబరు 29: రక్షణ పరిషత్తు సభ్యుడుగా పదవీస్వీకరణ చేసిన శ్రీ సి యం త్రివేది నీటి పారుదల, విద్యుచ్ఛక్తి వ్యవహారాలు చూస్తారని తెలుస్తోంది.

వచ్చినప్పుడు అవసరమైన కార్యక్రమాలను మరుదాకు ప్రభుత్వం తీసుకుంటుందనే విశ్వాసం మా కుపుంది" అని శ్రీ దాతార్ అన్నారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీల సమాఖ్య ఏర్పాటు కావాలి

కేంద్ర సహకార మంత్రి సలహా

ఏటికొప్పాక, అక్టోబరు 29. "దేశంలోని సహకార పంచదార ఫ్యాక్టరీలన్నీ, బొంబాయి రాష్ట్రంలోని పంచదార ఫ్యాక్టరీల సమాఖ్యవలె ఒక సమాఖ్యను ఏర్పాటు చేసుకోవాలి ఈ సూతనసంస్థ ప్రస్తుతం వ్యవసాయశాఖ అందచేస్తున్నట్లుగా నిపుణుల సలహాలు, ఉక్కు, సిమెంటు, ఆర్థిక సహాయం (పరిశ్రమల ధనసహాయ సంస్థనుంచి) మొదలైనవాటినికూడా లభింపచేయటానికి పూనుకోవటం అవసరం" అని కేంద్ర ప్రభుత్వ సహకారశాఖా మంత్రి డాక్టరు పంజాబ్‌రావు దేశముఖ్ ఇక్కడ అఖిలభారత సహకార పంచదార ఫ్యాక్టరీల ద్వితీయ గోష్ఠిని ప్రారంభిస్తూ సలహా చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు! చాలా రాష్ట్రాలలో కేంద్రీకృత క్రషింగ్ సంఘాలు ఇప్పుడు ఉండనే ఉన్నాయి. ఈ సంఘాలు స్వకీయమైన నిలువ నిలిచిపోకుండా దేశానికంతటికీ ఒక కూర్కెటింగ్ సంఘాన్ని ఏర్పాటు చేయటం అవసరమని నేను భావిస్తున్నాను ఈ జాతీయ మార్కెటింగ్ సంఘం అంతర్రాష్ట్ర వ్యాపారం లోనూ, విదేశీ వ్యాపారంలోను కూడా రాష్ట్ర సంఘాలకు సహాయపడుతుందని దీనిని మీ అందర్ని సహకారంతో త్వరలోనే నెలకొల్పగలమని ఆశిస్తున్నాను"

"పెద్ద పరిశ్రమలను సహకార పద్ధతిమీద ఏర్పాటు చేయకపోవటమే ఇప్పుడు మన పంచదార ఫ్యాక్టరీల అనుభవంతో తేలుసుకో గలుగుతాం. ఈ ఫ్యాక్టరీలు ఎప్పటికప్పుడు సభ్యుల సహకారాన్ని సంపాదించి గలిగితే సహకార పంచదార మిల్లులను, తేయాకు టీ యంత్రాలను కూడా నెలకొల్పటం కష్టమైన పనికాదు. మూడవపరకి 50 సహకార పంచదార ఫ్యాక్టరీలున్నా అంటే కాటికి ప్రతి సంవత్సరం 50 లక్షల గోనె సంచులు కావలసివస్తాయి. నిజంగా ప్రతిసారీ ఇన్ని సంచులు తయారు కావలసిన అవసరం కలిగితే, మార్పు ప్రాంతంలోని జనసహకార రైతులకు ఈ ఫ్యాక్టరీల వల్ల ఎంతో మేలు కలుగుతుంది"

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాగాసు విరివిగా ఉత్పత్తి అవుతుంది ఈ బాగాసువల్ల దేశానికి అమూల్యమైన విదేశీ ద్రవ్యం లభిస్తుంది. అయితే ప్రస్తుతానికి బాగాసు పండించేవారు ఎప్పుడూ ఆందోళనతోనే రోజులు గడపవలసి వస్తోంది. ఈ పరిస్థితులలో రైతుల శ్రేయస్సు తగ్గ ప్రతిఫలం లభించదు. అందువల్ల వీరంతా కలసి సహకార సంఘాలను ఏర్పాటుచేసుకుని తమ సొంత "గిడ్రైయింగ్" యంత్రాలతో పని జరుపుకోవాలి. నిలువుటే సహకార పద్ధతిమీద సిగరెట ఫ్యాక్టరీలు కూడా నెలకొల్పగలిగటం మంచిది కనుక సహకార సంస్థలన్నీ ప్రభుత్వవ్యాపార సంస్థల్లాగా పనిచేయవలసి ఎగుమతి చేయాలి దేశంలో పారిశ్రామికాభివృద్ధి సహకార కాలువ్వెలుగు రూపొందించుటకు సహకారోద్యమం యొక్క అవసరం"

"1956 జూన్‌నుండి నేటివరకు 150 వేల పెట్టుబడి సహకార సంఘాలు పనిచేస్తున్నాయి. 1955 56 పంచవర్షం లో ఇవి 49 కోట్ల రూపాయలకు పెట్టుబడి పెట్టాయి మనకు పెరుగుతూ మీద దు 750కోట్లు పెట్టుబడికావాలని అంచనా 1956 57 సంవత్సరంలో దాదాపు దు 70 కోట్లు కావలసి ఉంటుంది"

"సహకార సంఘాల పెట్టుబడి ధన వంతులైన రైతులకే ఎక్కువగాను లభిస్తోందని చాలా కాలంగా ఫిర్యాదు లుస్తున్నాయి ఇందుకు కారణం ఆ రైతులవద్ద జామీను ఇచ్చేందుకు భూమి లుండటమే ప్రభుత్వం ఇప్పుడు పెట్టుబడి వసతులు పేదవారికంటే ఎక్కువమంది రైతులకు కలిగించే ఉద్దేశంతో ముందు వచ్చేపంటమీద డబ్బు ఇవ్వాలని నిశ్చయించింది ఈ పద్ధతివల్ల ఇదివరకు పెట్టుబడి లభించనివారికికూడా ఇప్పుడు లభించటమే కాక సహకారోద్యమంలో ప్రతివారికీ స్థానం ఉంటుంది"

"1960-61 సంవత్సరాంతానికి దేశంలో సహకారపద్ధతిపైన 50 పంచదార ఫ్యాక్టరీలు పెట్టాలని భావించాం (దీటిలో 15 ప్రభుత్వ ప్రణాళికాకాలంలోనూ, 85 ద్వితీయప్రణాళికా కాలంలోనూ) ఇప్పటికే 88 ఫ్యాక్టరీలకు అనుమతులివ్వటం జరిగింది ఇంకా 12 ఫ్యాక్టరీలకు అనుమతించవలసి ఉన్నది అనుమతించిన వాటిలో 8 ఫ్యాక్టరీలు అప్పటికే పని ప్రారంభించాయి. నిదే విద్రవ్యం ఇబ్బందులవల్ల అనుకున్న ప్రకారం కార్యక్రమం కొనసాగకపోతే, నిలువుటి కాలవ్యవధిని పొడిగించుకోవలసి

విశాఖపట్నం అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్టు

O S 182/57

వాది -The Vizagapatam Municipal Council represented by its Executive Authority, the Commissioner

ప్రతివాదులు -1 శ్రీ అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం, 2 యీ విశ్వేశ్వర రావు, 3 శ్రీ వి కాశీకృష్ణ I C S 4 వ ప్రతివాది శ్రీ వి కాశీకృష్ణ I C S గారికి జారీ నోటీసు

యీ నెంబరు ప్రతివాదులు తెలుపాలు, విశాఖపట్నం Town మహారాణిపేట వార్డు,మహారాణిపేటలో నెం 916/1818 నంబర్ గలిగినటువంటి భూమికి, ప్రతివాదులు వాదిగారికి యివ్వవలసిన పన్నులు 148 63 వ పైనలకు పై నెంబరున జారీ జాబులు చేసినారు 8 వ ప్రతివాదికి చదరువాదా నోటీసు నిమిత్తం 3 11-57 తేదీకి వాయిదా వేయబడియున్నది. 3 వ ప్రతివాది చదరు తేదీని పై కోర్టులో తగిన 11x0ట్లకు పోలీసు అయి ఆక్షేపణ యున్నయెడల మరియు చెప్పుకోవలెను లేనియెడల చదరు దావా 3 వ ప్రతివాది పరోక్షమందు విచారణ కొనబడును

ఆర్ వి. రమణ వాది అడ్వకేటు

విశాఖపట్నం 12 10 57

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

మద్రాసు సిటీ ఉత్తర భాగమున పహారాకరమును (ఆన్సిలరీ) సర్వీసులు యీ క్రింద వివరించిన ప్రకారం మద్రాసు సిటీ ఉత్తరభాగమున పహారాకరమును సర్వీసులు చేయుటకుగాను దక్షిణరైల్వేవారు టెండర్లను నిర్వయించిన ఫారంలో కోరుచున్నారు

(1) మద్రాసు సెంట్రల్, పెరేంబిడ్డి, కాకలిపేట, రాయపురం, మద్రాసు బీచ్ రైల్వేస్టేషనులలోనందు కొనబడిన హార్బిల్స్ మరియు/లేక సూడ్సును మద్రాసు సెంట్రల్, పెరేంబిడ్డి మద్రాసు బీచ్ రైల్వేస్టేషనులకు, హార్బర్ హార్బిల్స్ మరియు/లేక సూడ్సు పెడికు చేరవేయుట.

(III) మద్రాసు సెంట్రల్ స్టేషను మరియు మద్రాసు పెరేంబిడ్డి స్టేషను మరియు మద్రాసు సెంట్రల్ స్టేషన్ మరియు పెరేంబిడ్డి స్టేషనుల మధ్య హార్బిల్స్ మరియు/లేక లగేజి మార్పు పనులు చేయుట.

(IV) నివాస గృహములనుండి, గోడౌనులనుండి లేక హార్బిల్స్, మరియు/లేక సూడ్సులను తమ చేయవారి వ్యాపార స్థలములనుండి హార్బిల్స్ మరియు లేక సూడ్సు పనులు చేసికొని, ఆయా సిటీబ్యాంకుల ఆఫీసులవద్ద బుక్కు చేసి, ఆయా రైల్వే స్టేషనులకు రవాణాకై చేరవేయుట

టెండరు ఫారములు యితరులకు కూర్చరాదు చదరు ఫారముల పెట్టు టికి తు 10-ల వరకు వర్తించి 12-11-1957 మధ్యాహ్నం 3 గంటల వరకు లేక ఆలోపుగా చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు డివిజనల్ రైల్వే, హార్బర్ రోడ్, మద్రాసు-3 వారి ఆఫీసు నుండి పొందవచ్చును తగినమొత్తము తీసుకు జమకాగలదు.

ప్రతి టెండరు వెంట రు 1000 రొక్కం డిపాజిటుగా చెల్లించినవారికి జతపర్చు పరిస్థితి పద్ధతి డిపాజిట్టు మొత్తంను చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, హార్బర్ రోడ్, మద్రాసు-3 వారి ఆఫీసు నుండి పొందవచ్చుట తగినమొత్తము తీసుకు జమకాగలదు.

ప్రతి టెండరు వెంట రు 1000 రొక్కం డిపాజిటుగా చెల్లించినవారికి జతపర్చు పరిస్థితి పద్ధతి డిపాజిట్టు మొత్తంను చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, హార్బర్ రోడ్, మద్రాసు-3 వారి ఆఫీసు నుండి పొందవచ్చును తగినమొత్తము తీసుకు జమకాగలదు.

టెండరు ఫారములు పంపువప్పుడు సర్వీసుల తీరు వివరములు,పనిచేయుటలోగల పాధారణ నియమ నిబంధనలు పంపబడును

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, మద్రాసు.

28—10—57

అణ్వస్త్రాల నిషేధం

రెడ్‌క్రాస్ సమావేశం అభ్యర్థన

న్యూఢిల్లీ, అక్టోబరు 29 ఇళ్లమందు అణ్వస్త్రాల వాడకాన్ని నిషేధించాలని, అంతర్జాతీయ రెడ్‌క్రాస్‌కు సంబంధించిన మూడవయ ధర్మశాస్త్ర పరిశీలక సంఘం సమావేశంలో పోలియట్ యూనియన్, చైనా, పోలాండ్, బల్గేరియా, రుమేనియా, యుగోస్లావియా, జెకోస్లావేకియా దేశాల ప్రతినిధులు కోరారు యుద్ధసమయాల్లో, ప్రజా రక్షణకు అనువైన ముసాయిదా నిబంధనలను చర్చించే నిమిత్తం, యీ సంఘం యిటీవల ఉదయం సమావేశమైది

ఇక్కడి చైనా రాయబారి శ్రీ పాన్-ఆ-లీ, తమదేశంతరఫున మాట్లాడుతూ, ఒక వేళ పోరాటం అంటూ సంభవిస్తే, మూడవజాతి యుద్ధమూ పర్వ వాసమైపోకుండా; తరతరాలకు శిల్పం చేరకుండుగానను, అణ్వస్త్రాలాంటి మారణాయుధాలను నిషేధిస్తూ స్పష్టంగా ఒక నిబంధనను చేర్చాలని తెలియచేశారు. ఈ మాదనకు అనుగుణంగా నిబంధనలు ముసాయిదాను సవరించి, నిస్పృహతం చేయాలన్నారు. ఈ సంఘం యిక్కడి ఆధిక్యంగా నిర్ణయిస్తే అణ్వస్త్ర పరీక్షలు, ప్రయోగాల నిషేధానికి దోహదంకలుగుతుందనిగూడా శ్రీ తెప్పారు

రెడ్‌క్రాస్ అంతర్జాతీయసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ యుఫ్ పీయోర్టెట్ చర్చను ప్రారంభిస్తూ, యుద్ధాలాంటి చర్యలకు అణుశక్తి వాడకాన్ని నిషేధిస్తే నిబంధనలనిచిగా చాలామంది కోరుతున్నారన్నారు అట్లా జరిగినప్పుడే ప్రజలకు రక్షణ ఉంటుందనిగూడా పేర్కొన్నారు

అణ్వస్త్ర నిషేధంపై సమితి చర్చ జరుగుతున్నదనీ, కాబట్టి, ఆయా ప్రభుత్వాలు తమకున్న దృక్పథాలను తెలిపేందుకు వీలుగా, ఈ అంశాన్ని సమితి పరిశీలనకు నుంచినది శ్రీలిప్పైన్ ప్రతినిధి శ్రీ యుకు. శ్రీ యూలబోకా చెప్పారు

దక్షిణ కొరియా ప్రతినిధి శ్రీ పైకు జాయుకుడు శ్రీ పాన్-ఆ-లీకు ప్రసంగిస్తూ, యీ పని శ్రీ కి అణ్వస్త్ర నిషేధంలాంటి అంశాలను చర్చించే బదులు, మానవ హృదయాల మనస్సు, బుద్ధిని గూర్చి చర్చ జరపాలన్నారు

అణ్వస్త్ర నిషేధం, నిరాయుధ మొత్తం అంశమనీ, రెడ్‌క్రాస్ సంస్థ వివిధ దేశాలమధ్య అభిప్రాయ భేదాలను కలిగిస్తే, దానివల్ల ప్రమాదం ఏర్పడుతుందనీ అమెరికా ప్రతినిధి వాదించారు

ఈ సమస్యపై, బహుళ్య సమితి ఒక నిర్ణయానికి వచ్చేవరకు, యీ నిబంధన పరిశీలనను వాయిదా వేయాలని బ్రిటిష్ ప్రతినిధి కోరారు.

ఇరాక్ వైద్య, పారిశ్రమిక సంఘం పాధారణ సంఘాలు గూడా యిటీవల సమావేశమై ఆయా సంఘాలు పంపిన వివిధ నివేదికలను, ఆమోదించటం, అధ్యక్షుడు, యితర కార్యవర్గ సభ్యుల ఎన్నిక తదితర కార్యక్రమాలను కొనసాగించాయి

ఇతర దేశాలకు భారత ఉదాహరణ

భారతప్రతినిధి మాట్లాడుతూ, రెడ్‌క్రాస్ సంస్థ నిర్వహించే పహారాకార్యక్రమం శ్రీఘ్రంగా విస్తరిస్తూ వస్తున్నదనీ భారత ప్రభుత్వం తన పౌరశాఖలకు శిక్షణనిచ్చి తమకున్న దృక్పథాలను తెలిపేందుకు వీలుగా, ఈ అంశాన్ని సమితి పరిశీలనకు నుంచినది శ్రీలిప్పైన్ ప్రతినిధి శ్రీ యుకు. శ్రీ యూలబోకా చెప్పారు

దక్షిణ కొరియా ప్రతినిధి శ్రీ పైకు జాయుకుడు శ్రీ పాన్-ఆ-లీకు ప్రసంగిస్తూ, యీ పని శ్రీ కి అణ్వస్త్ర నిషేధంలాంటి అంశాలను చర్చించే బదులు, మానవ హృదయాల మనస్సు, బుద్ధిని గూర్చి చర్చ జరపాలన్నారు

అణ్వస్త్ర నిషేధం, నిరాయుధ మొత్తం అంశమనీ, రెడ్‌క్రాస్ సంస్థే

లంక భూములకు టెండర్ల పద్ధతి

ప్రభుత్వ సంకల్పం

హైదరాబాదు, అక్టోబరు 29 లంక భూములకు "ఓపెన్ టెండర్ల" పద్ధతి ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు ఇవాళ శాసనసభలో శ్రీ పి. వెంకటేశ్వర్లు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

లంకభూములలో ఇప్పుడు మూడింట రెండువంతులు కౌలుకిచ్చి ఒకవంతు వేలం చేస్తున్నారు. ఇలా మూడోవంతు వేలం చేయడం ప్రభుత్వం మానదని, పశువుల మేతకోసమని ఇలా చేయక తప్పదని రెవెన్యూ మంత్రి చెప్పారు.

100 ఎకరాల నిస్తీర్ణానికి తక్కువగా ఉన్న లంకలను వేలం చేయరని, అధికారులను సహకారసంఘాలకు కౌలుకిస్తారని మాత్రం ఇచ్చారు

గంజి నాగేశ్వరరావు ప్రశ్నకు సమాధానమిస్తూ, 56-57 లో లంకభూములను మూడేళ్ళపాటు కౌలుపై, కౌలుకు తీసుకొనడానికి ముందుకువచ్చిన వ్యవసాయకూలీ సంఘాలు రెండేనని చెప్పారు

56-57 లో కౌలుతగ్గింపుకు (రెమిషన్) 41 సంఘాలు దరఖాస్తు పెట్టుకొన్నాయని, తమ దరఖాస్తులలో తగ్గింపబడినది కోరిన మొత్తము 55908-8-8 అని, ప్రభుత్వం మంజూరుచేసిన తగ్గింపు 7151-8-6 మిగతా దరఖాస్తుల విషయంలో తగ్గింపు మంజూరుచేసే విషయం ఆయా కలెక్టర్ల పరిశీలనలో ఉందని చెప్పారు

కట్టుపైనా తెలియకుండా ఎక్కువ కాలము వేలం పాడినవారి విషయంలో ప్రభుత్వం పునఃపరిశీలన చూపేదిలేదని ఖచ్చితంగా చెప్పారు.

లంక భూములమీద ప్రభుత్వానికి ఎకరానికి రూ 86 లు వస్తున్నదన్నారు

శ్రీ గంజి నాగేశ్వరావుఅడిగిన మరో ప్రశ్నకు జవాబుచెబుతూ, 1964-66 ఫసలీలకు రామరాజులంక గ్రామంలో హరిజన వ్యవసాయకూలీ సహకార సంఘం లంకల కౌలుకు దరఖాస్తు పెట్టుకొందని, తమ లంకలో అన్నికులాల వ్యవసాయకూలీ సహకార సంఘాలకు యిదివరకే ఇవ్వడమైందిగాబట్టి, ఈ దరఖాస్తును అంగీకరించడానికి వీలుకాకపోయిందని, 1964 66 ఫసలీలలో అన్నారామునిలంక హరిజనవ్యవసాయకూలీ సహకార సంఘం కౌలుకు దరఖాస్తు పెట్టకోలేదని తెలియజేశారు

ప్రభుత్వ విధానం

వ్యవసాయం చేయడానికి తగినంత పెట్టుబడి ఉన్న, అన్నికులాల వ్యవసాయకూలీ సహకార సంఘాలకు లంక భూములను కౌలుకివ్వాలనేది మామూలుగా ప్రభుత్వవిధానం విశాల దృక్పథం ఉన్న ఒకపార్టీ, కేవలం హరిజన వ్యవసాయకూలీ సహకార సంఘాలకే అభిమానించడాన్ని తాను సమర్థించడం అని రెవెన్యూమంత్రి వివరించారు. శ్రీ ఎం. నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా ఇలా చెప్పారు. "1956 ఫసలీలో వేలం చేసిన లంకభూములు 15029 ఎకరాలు, తమ వేలంద్వారా ఈ 516 వేలు ప్రభుత్వానికి వచ్చింది వేలం పద్ధతి సమర్థనీయమని అని కొందరు ప్రభుత్వానికి విన్నవించారు. ఒక గ్రామంలో ఉన్న లంకభూములో మూడోవంతు వేలం చేసి మిగతా రెండువంతులు మామూలుగా అనులులోఉన్న ఉత్తర్వు ప్రకారం (కౌలుకు) ఇచ్చివేయాలని 1955 సెప్టెంబరులో ప్రభుత్వం ఆదేశించింది అతకువాత తమ విషయాన్ని మళ్ళీ ప్రభుత్వం పరిశీలించింది ఏ గ్రామంలో సైతం లంకభూములని నిస్తీర్ణం మారు ఎకరాలకు తక్కువగుంటే ఆ భూములను వేలం చేయవలసరపలేదని ఆ భూములను వ్యవసాయకూలీ సహకార సంఘాలకు కౌలుకివ్వాలని ప్రభుత్వం ఒకమార్పు చేసింది, ఇంతకుముందే 1955 సెప్టెంబరులో నిర్ణయించిన లంకభూముల విధానాన్నే అనుసరించాలని ప్రభుత్వం నిశ్చయించుకొన్నది 100 ఎకరాలలోపు లంకభూములున్న గ్రామాలలో లంకలను కౌలుకిచ్చేటప్పుడు, వేలంలేకుండా కౌలుకు తీసుకోగల అర్హతఉన్న కులాలకుమాత్రమే ఇస్తారు ఈ ఉత్తర్వు 1367 ఫసలీనుంచి అమలులోకి వస్తుంది

ఇంకా కొన్నిప్రశ్నలకు జవాబిస్తూ పశువుల మేతకు కావాలి గాబటి లంకభూములలో మూడోవంతు వేలంచేయకుండా ప్రాధాన్యతనీ, ఉత్పత్తి ఎక్కువ కావాలన్నప్పుడు పశువులకు పచ్చిక బీళ్లుండడం అవసరమని అన్నారు

ఆత్మారాముడు

శ్రీ నాగిరెడ్డి: లంకభూములను పశువులమేతకోసం కేటాయించమే ఉపయోగిస్తున్నారని మంత్రిగారి "ఆత్మారాముడు" సమ్మతిస్తున్నారా, ఆ భూములలో వాణిజ్య పంటలు వేయడంలేదా? మరి అయితే మంత్రి ఏం చేయదలచారు.

సభాపతి ముందు "ఆత్మారాముడు" అనే ఆ మాటనుఉపసంహరించుకోండి, మంత్రిని అగౌరవ పరచేట్లుగా ప్రయోగించినట్లున్నది మంత్రిగాని, సభ్యులు గాని ఇలా వ్యంగ్యంగా మాట్లాడటం మంచిదికాదని నా సలహా.

రెవెన్యూమంత్రి గౌరవసభ్యుడు ఏవేవో విసిరారు నన్ను సమాధానం చెప్పనివ్వండి భగవంతుడిలో సమ్మతం కాకపోయినా భగవంతుడు ఆత్మారాముడో నన్ను హిందువుల సమ్మతి కాన్ని ఒప్పుకొన్నందుకు సంతోషం

గోదావరిలోని 85 వేల ఎకరాల లంకభూముల విషయంలో ఇబ్బందేమీ లేదు కృష్ణా గుంటూర్లలో ఇబ్బందిగా ఉన్నాయి. ఇక్కడ లంకభూములలో వాణిజ్య పంటలు వేసినట్లు మా దృష్టికి తెస్తే తగిన చర్య తీసుకొంటాము."

పోలీసు ఉద్యోగి ప్రవర్తన

హక్కుల ప్రతిపాదనకు సభాపతి నిరాకరణ

హైదరాబాదు, అక్టోబరు 28 సభాపతి శ్రీ కాళేశ్వరరావు ఇవ్వాళ శాసనసభలో శ్రీయం నాగిరెడ్డి ప్రతిపాదించిన హక్కుల ప్రతిపాదనను తగిన ఆధారం లేదని చెప్పి నిరాకరించారు ఆగస్టు 9 తేదీన నడిపూడి స్టేషన్ వద్ద ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు ప్రవర్తనకు సంబంధించి ఈ ప్రతిపాదన వచ్చింది

తనవిషయంగూర్చి దర్యాప్తుచేయించి ఇకముందు ఇల్లాంటివి జరగకుండా పోలీసు ఉద్యోగిని హెచ్చరించాలని కూడా సభాపతి ముఖ్యమంత్రికి సలహా ఇచ్చారు.

ప్రశ్నోత్తరాలు అవగానే సభాపతి సభ్యునిరోజుల ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు అక్రమంగా వ్యవహరించాడని చెప్పి హక్కులప్రతిపాదన తీసుకు అందించినీ అది నిజమే అయితే అది తప్పు పని అయినందున ఆ ప్రతిపాదన పక్షాన సభాధ్యక్షునికి, ప్రతిపక్షం నాయకునికి సంపాదనీ తెలియజేశారు

సభాపతి అనుజ్ఞపొంది మాట్లాడుతూ ఆగస్టు 9 వ తేదీన తాను రాష్ట్రపతిని కలుసుకొనటానికి వెడుతుండగా నడిపూడి స్టేషనుకు వద్ద సబ్ ఇన్‌స్పెక్టరు రానివ్వలేదని శ్రీ యం నాగిరెడ్డి చెప్పారు ఆ ఉద్యోగి శాసనసభ సచివాలయం లేఖనుకూడా లెఖ పెట్టకుండా "తుంగలో త్రొక్కుదానిని" అని తూలనాడించివేశాడని చెప్పారు పై అధికారులతో మాట్లాడకుండానే వేలమంది జనంముందు తనమీద పర్చాడనికూడా నాగిరెడ్డి ఆరోపించారు "ఇది సభాపతిని, అవమానపర్చటం, సభ్యుల హక్కుల భంగం క్రిందకు వస్తుంది కనుక ప్రతిపాదనను హక్కుల పరిశీలన సంఘానికి నివేదించాలని కోరుతున్నాను" అని శ్రీ నాగిరెడ్డి అన్నారు

సభాధ్యక్షుడు "పెద్దవాడు వచ్చినప్పుడు ఒక కార్యక్రమం దాని ప్రకారం వారికి స్వాగతం ఇవ్వటం అంటూ వుంటాయి. మా వెర్లలో కొంతమందిని లాంఛనం ప్రకారం కొంత మందిని రాష్ట్రపతికి ఎదుటపర్చాం పెద్దవారు కారులోగాని, రైల్లోగాని దిగుతూ వుంటే తొక్కిసలాట పెట్టకూడదు. వారికి రక్షణఇవ్వవలసిన బాధ్యత పోలీసుఅధికారులపైన వుంది. సభ్యులు విద్యుత్కుడ్యాన్ని నెరపేర్చుకుంటూ పోలీసులను అపలేరు. ఎవరిపైనా పడిపోవుంటే ఆ ఉద్యోగిని తప్పాలికి భద్రపరచి వుంటేవారం విద్యుత్కుడ్యాన్ని నెరపేర్చిపడుకు వంటివే మాట ఆ ఉద్యోగిని అభినందించవలసి వుంది సభ్యుల హక్కులను గమనించవలసిందే కాని మనంకూడా మనబాధ్యతలను గుర్తుపెట్టుకోవాలి ఎప్పుడుపడితే అప్పుడు పెద్దవారిని కలిసిపెట్టకూడదు. సభ్యుడు తన విషయాన్ని పత్రాలిందవలసి వచ్చినందుకు చింతిస్తున్నాను"

శ్రీ నాగిరెడ్డి "నడిపూడి నేనను ఇంజనులు నీళ్ళు తీసుకోవడానికి ప్రధానమంత్రి నాగార్జున సాగర్ వెళ్లేటప్పుడు జవాన్ని పదలి మూడ నిచ్చారు నేను జవాన్ని అడుగుతో వుంటాం చివరికి 9 తేదీనకూడా అంతే జరిగిందనుకోండి పై పెచ్చు ప్రభుత్వం పాలకులు మంత్రులు సభ్యులను, శాసనసభా సభ్యులను మర్యాదగా చూడాలని ఉద్యోగులకు తాఖీదులు పంపుతూవుంటుంది. పశాలంలో తగు చర్యలు తీసుకోకపోతే విషమ పరిస్థితులకు కారితీయవచ్చును.

సభాపతి "రాష్ట్రపతికి నిర్దిష్ట కార్యక్రమం వుంటుంది. నడిపూడిపద్ద రైలు ఆగవలసివుంటాయా? ఆరోజున ఉద్యోగి ఎల్లా ప్రవర్తించాడో ముఖ్యమంత్రి తెలుసుకుంటారా?

శ్రీ సుందరయ్య ఈ సంఘటనలో ప్రతిపక్షం సభ్యుడు ఇరుక్కున్నంతే సూత్రాన.

సభాధ్యక్షుడు కాంగ్రెసు సభ్యుడైనా పరిస్థితి ఏమీ మారదు ప్రతిపక్షం నాయకుడు ఆ మాటను ఉపసంహరించుకోవాలి

ప్రతిపక్షం నాయకుడు: రాష్ట్రపతికి స్వాగతం చెప్పటానికి వచ్చే సభ్యుని ఎడల పోలీసు ఉద్యోగి ఎల్లా ప్రవర్తించాడనేది ప్రస్తుత విషయం ఉద్యోగి చర్యను ముఖ్యమంత్రి పరిశీలించేందుకు విచారంగానూ, ఆశ్చర్యంగానూ వుంది నడిపూడి నీళ్ళకోసం రైలు ఆగే సమయంకాబట్టి సభ్యుడు, ఆవేశమంది జనం రాష్ట్రపతిని చూచి తమ గౌరవం పెలడించాలనుకున్నారు రైలును ఆపటానికి ఎవ్వరూ ప్రయత్నించలేదు రాష్ట్రపతి వెళ్లేముందు బయటకు వచ్చారు పూలమాలలు అందుకున్నారు ఉద్యోగి సభాపతి పరిపత్రాన్ని గౌరవించి మర్యాదగా ప్రవర్తించి వుండవలసింది"

సభాపతి "ఆవేశకాలేశాలను ప్రదర్శించడ వలసరాలేదని సభాధ్యక్షుని ప్రతిపక్షనాయకుని కోరుతున్నాను ఉద్యోగి ఆ మర్యాదగా వ్యవహరించాడా అన్నది ప్రస్తుత సమస్య ఉద్యోగి చర్యను సమర్థించనివసరమూ లేదు తప్పుపట్టవలసిన అవసరమూ లేదు. ఆ ఉద్యోగి ఆ మాటలను వాడాడా లేదా అని విచారించాలి

సభాధ్యక్షుడు "నేను రాష్ట్రపతి వెంటనే వున్నాను నివేదిక తెప్పించవలసిన అవసరంలేదు ఉద్యోగి సభ్యునితో ఏమిఅన్నాడో తెలియదు సభ్యుడే "తుంగలో త్రొక్కు" అనే మాటలను చేర్చివుండవచ్చును

ప్రతిపక్షనాయకుడు: సభాధ్యక్షుడు "కల్పించి"అని వాడివచ్చునా?

సభాపతి ఉద్రేకం వచ్చినప్పుడు ఏదైనావస్తుంది ఏమిజరిగింది విచారించాలి

సభాధ్యక్షుడు: ఎక్కువ కాకపోయినా కనీసం ప్రతిపక్షానికి వున్న హక్కులు మామూలువాన్నాయి రాష్ట్రపతిని గౌరవించటానికి అధికారి ఉద్యోగి తనవిధిని నిర్వహించకపోతే సభ్యుడు అన్నట్లు విషమపరిస్థితి ఏర్పడవచ్చును కొన్నినియమాలు నిబంధనలు వున్నాయి పెద్దవారితో వ్యవహరించేటప్పుడు సభ్యులు వారిని పాటించటం అవసరం. ఆహ్వానించినప్పుడు పని సరిగా మర్యాదజరుగుతుంది

శ్రీ భాటం శ్రీరామమూర్తి: పెద్దవాళ్ళు వచ్చినప్పుడు సభ్యులు వారిని కలుసుకోవచ్చునా? లేదా?

సభాపతి హక్కుఅనేది వుంటేనే హక్కులభంగం అంటూ వుంటుంది. ఆసమయంలో రైలుఆగే కార్యక్రమం లేదు అందువలన హక్కు అంటూ ఏర్పడలేదు కనుక ప్రతిపాదనకు తగిన ఆధారంలేదు నేను దానిని త్రోసి వేస్తున్నాను.

అయితే అసలు ఏమిజరిగిందో విచారించి అమర్యాదగా ప్రవర్తించివుంటే ఇకముందు ఇల్లాంటిది జరగకుండా ఉద్యోగికి సలహాఇవ్వాలని సభాధ్యక్షుని కోరుతున్నాను

సభాధ్యక్షుడు "విచారించి అమర్యాదగా ప్రవర్తించివుంటే అది తప్పుఅని చెప్తాం"

రాజ్యాంగంలో గోవా పేరు ఉదహరించాలి

జనసంఘ నాయకుని సూచన:

రాజమండ్రి, అక్టోబరు 24 జనసంఘ కార్యదర్శి శ్రీ జగన్నాథరావ్ జోషీ నిన్న వచ్చారు. స్టేషన్ వద్ద శ్రేయోభిలాషులు వేలూరి లక్ష్మీనరసింహం వెంకట్రామయ్య, సంపత్కుమారభంగ్ స్వాగతమిచ్చారు.

విక్రమ మందిరంలో శ్రీ వెంకట్రామయ్య పత్కారం చేశారు శ్రీ జోషీ మాట్లాడుతూ అధికారంలో వున్నవారు ప్రతిపక్షాలకు కులత్వేషణాదం, కమ్యూనిజం, ఏదో ఒకటి అంటగట్టడం అలవాటయిందన్నారు కాశ్మీరు భారతి అంతర్భాగమంటూ ప్రత్యేక హోదా, అధికారాలు, ఇవ్వడంపట్ల, ఆశ్చర్యం వెల్లడించారు గోవానుకూడా భారత అంతర్భాగంగా గుర్తిస్తూ రాజ్యాంగం సవరించాలని సూచించారు. ప్రణాళికల ప్రయోజనాలను ప్రజలు ఎంతవరకు పొందగలుగుతున్నదీ పాలకవర్గం గమనించడం లేదన్నారు జనసంఘంలో అందరూ చేరవచ్చన్నారు

శ్రద్ధానందఘాట్‌లో శ్రీ ఘంటా బాపయ్యచౌదరి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

కాన్ని ఒప్పుకొన్నందుకు సంతోషం

కొల్లేరు పథకానికి ప్రాముఖ్య మివ్వాలి

మంత్రికి విజ్ఞప్తి

కాకినాడపల్లిగూడెం, అక్టోబరు 27: వరద నిరోధక పథకంగా కొల్లేరు వరద నిరోధక పథకానికి అధిక ప్రాముఖ్యం ఇచ్చి వెంటనే పని జరిపించవలసినదిగా పందిమూరులో నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ కె. వి. వరసింగరావుకు ఇటీవల పలువురు విజ్ఞప్తి చేశారు.

కొల్లేరు వరద నిరోధక పథకాన్ని అమలు జరిపితే వేలాది ఎకరాలకు ముంపు ప్రమాదం తప్పిపోతుంది. అదనంగా చాలా భూమిలో వ్యవసాయం జరుగుతుంది ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుందని మంత్రి శ్రీ కె. వి. వరసింగరావుకు శ్రీయుతులు చింతల పాటి వరప్రసాదమూర్తిరాజా, మల్లారెడ్డి శేషగిరిరావుగారలు వివరించారు

ప్రధాన ఇంజనీరు శ్రీ జి. వరసింహారావు, కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ చంద్రశేఖర్, కృష్ణా గోదావరిజిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లూ, శ్రీయుతులు ఎమ్ ఆర్ అప్పారావు, కె. అప్పారావు, శ్రీరాల బలరామకృష్ణ యిగ్గారలు కూడా మంత్రి వెంట పందమూరుకు వచ్చారు

కొల్లేరు ప్రాంతంలో మంత్రి దాదాపు కాలుకు గంటలు వివరించారు ఉప్పుటేరును తవ్వగా, లోతుగా త్రవ్వించి, వెడల్పు ఎక్కువ చేయిస్తే కొల్లేరు వరదనీరు సముద్రంలోకిపోయే వీలుంటుంది కనుక వరద నిరోధక పథకం దీనిని అమలు జరిపించవలసినదిగా మంత్రికి శ్రీ మల్లారెడ్డి శేషగిరిరావు విజ్ఞప్తి చేశారు.

కొల్లేరు ప్రాంతానికి చెందిన 60 వేల రకపు మైళ్ళల్లోని పొలాలకు ముంపు ప్రమాదం కాకుండా కుట్టూ గట్టు నిర్మించవలసిన అవసరాన్ని మంత్రికి శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తిరాజా వివరించారు.

తెనాలి కసాయి దుకాణదారుల నిరసన

తెనాలి, అక్టోబరు 22 కసాయి దుకాణ దారులు శ్రీ ఎస్ వరదరాజు అధ్యక్షతన సమావేశమై, పోలీసు అధికారులు తమ తూని రాళ్ళను, త్రాసులను తీసుకు వెళ్ళినందుకు నిరసనగా దుకాణాలను మూసివెయ్యాలని తీర్మానించారు (స్వ వి)

శ్రీమతి కొమాలీ అమ్మాళ్ అజాద్ బాలికోత్సవం (మద్రాసు) బాలికోత్సవం ఇటీవల గవర్నరు శ్రీ పి. వి. రాజమన్నారు అధ్యక్షతన జరిగింది ఆ క్రిమింలోని ఒక బాలిక స్వాగతం చెప్తున్నది

నీలంద్రాబాదు వద్దే ఉన్నత పాఠశాలలో బాలికారాజ్య సమితి దినోత్సవ సందర్భోచిత ప్రదర్శనచేసిన బాలబాలికలు.

గుంటూరుజిల్లా చినకాకాని పంచాయితీ గ్రంథాలయభవన ప్రవేశోత్సవం మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ఇటీవల జరిపారు. ప్రక్కన పంచాయితీ అధ్యక్షుడు శ్రీ సుద్రం వెంకటేశ్వరావు, శ్రీ రామమూర్తి, శ్రీ లింగిశెట్టి జగన్నాథం.

రష్యాలో సూర్యమండల పరిశోధనాలయం: విశ్వకిరణాల బలాన్ని చూపే, యంత్రభాగం బలాలు విద్యుత్ కాంతి కణాలుగా ఇందులో పనిచేస్తాయి

"భూషణ" హిందీ పరీక్షా ఫలితాలు

కర్నూలు, అక్టోబరు 29 హైదరాబాదు హిందీ ప్రచారసభ గతేడాదిలో నిర్వహించిన "భూషణ" పరీక్షా ఫలితాలు దిగువ ప్రచురిస్తున్నాము

ఉత్తమంగా నెగ్గినవారు

శ్రీ యస్ యస్వంతరావు-నిజామాబాదు-ప్రథమస్థానం

శ్రీ గోవిందలాల్ గిల్డా--గుల్బర్గా-ద్వితీయస్థానం

శ్రీ చంద్రకాంత తిక్కర్కర్-పొరంగాబాదు-తృతీయస్థానం

ముగ్గురూ ద్వితీయ శ్రేణిలో కి ఉత్తీర్ణులైనారు

ద్వితీయశ్రేణి 18 18 21 22 39 69 97 105 119 121 134 140 149 150 162 293 345 351 392 398 401 402 404 405 406 487 440 447 491 495 508 559 637 678 680 686

తృతీయశ్రేణి 8 4 6 10 11 12 14 80 81 83 84 85 45 47 48 68 65 70 72 75 76 78 79 81 85 86 87 89 91 101 102 106 107 108 109 110 120 122 126 128 129 181 148 144 158 154 156 161 165 166 168 169 170 171 173 176 179 194 197 199 200 201 210 213 216 217 235 246 247 248 251 252 258 255 259 265 262 272 278 275 టు 280 282 286 289 290 291 294 301 టు 304 306 307 312 టు 315 317 318 322 328 341 342 343 346 347 349 350 352 358 357 361 378 381 385 391 399 400 408 407 410 412 436 441 446 448 449 450 455 458 468 474 475 478 480 481 488 486 487 494 496 499 500 501 502 504 507 512 514 516 517 527 532 536 542 544 549 556 558 561 563 569 598 600 601 608 605 606 607 610 614 628 631 638 642 659 662 668 664 667 679 681 688 706

రంగంపేట, కరీంనగరి, వేములవాడ, గోర్తి, యాదగిరి, చింద్రాల ఫలితాలు పరిశీలనలో వున్నాయి

తెలియని రాజీనామా

హైదరాబాదు, అక్టోబరు 29: శ్రీ పంబూరి శ్రీనివాసరావు (కాంగ్రెసు) శాసనసభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్లు తమకేమీ తెలియదని, సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఇవాళ శాసనసభలో చెప్పారు.

శ్రీ కె. లింగం (కాం) కొన్ని పత్రికలలో శ్రీ శ్రీనివాసరావు రాజీనామా ఇచ్చినట్లు వెలువడింది నిజమేనా అని అడగా, సభాపతి పైవిధంగా చెప్పారు.

గృహనిర్మాణ మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 29 పట్టణాల్లోనూ, పల్లెలలోనూ గృహనిర్మాణం చురుకుగా సాగటానికి, ద్వితీయ ప్రణాళికలో పెట్టుకున్న గృహనిర్మాణ ప్రమాణాన్ని పాటించటానికి తీసుకోవలసిన చర్యలను గృహనిర్మాణ మంత్రులు మైసూరులో అక్టోబరు 31 నుంచి సమావేశమై చర్చిస్తారు సమావేశానికి కేంద్ర నిర్మాణాలు, గృహవసతి మంత్రి శ్రీ కె. సి. రెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ఏం నేటినుండి ఏం

విజయవాడ { శ్రీ లీలామహల్
మారుతి (ఒకవారం మాత్రం)

గుంటూరు శ్రీ సరస్వతీ పిక్చర్ ప్యాలెస్

భారతదేశపు అంతర్జాతీయ తార నర్గిస్

సకల ప్రపంచానికీ ఆదర్శ మాతృమూర్తిగా యీ చిత్రంలో అపూర్వంగా నటించింది.

ప్రథమ పంచరంగుల చిత్రం 'ఆన్' నిర్మించిన మహబూబ్ సమర్పించు

** పంచరంగుల చిత్రం **

నర్గిస్ నటించిన

మదర్ ఇండియా

(హిందీ)

MOTHER INDIA

డైరెక్షన్ మహబూబ్. మ్యూజిక్: నౌషద్.

2 వ వారం మద్రాసు - మిడ్‌లాండ్ & అశోక్



తయారీదారులు. ది వెజిటబుల్ సోప్ వర్క్స్, కోజికోడ్.

ప్రాప్తియులు. సేట్ నాగజీ పురుషోత్తమ & కంపెనీ (ప్రయివేటు) లిమిటెడ్, కరాచీ 1, బొంబాయి-2

ఇండియన్ సోప్ అండ్ టాయిలెట్రీస్ మేకర్స్ అసోసియేషనలో సభ్యులు.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1 Editor S. Sambhu Prasad.